కంటి పరీక్షలతో ప్రజలకు ఎంతో మేలు



మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కంటి పరీక్షలతో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని 10వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుంకె రాజామల్లయ్య , వైస్ చైర్మన్ అయిలేని అనిత , కౌన్సిలర్ గోవింద రవి , పెరుక భాగ్య రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు , వైద్య అధికారులు, ఆశా వర్కర్లు, ఆర్పీలు పాల్గొన్నారు.

నవతెలంగాణ

1



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం 21 మార్చి 2023

రూ.25.46 కోట్లతో దుబ్బాక మున్సిపల్ వార్షిక బడ్జెట్



నవ తెలంగాణ-దుబ్బాక

రూ.25.46 కోట్లతో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను దుబ్బాక మున్సిపల్ వార్షిక బడ్జెట్ ను మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అధ్యక్షతన సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ముజామిల్ ఖాన్ సమక్షంలో సోమవారం ప్రవేశపెట్టారు. ప్రభుత్వ గ్రాంట్లు,మున్సిపల్ ఆదాయం, డిపాజిట్లు మొత్తం కలిపి రూ.25 కోట్ల 46 లక్షలు ఆదాయం సమకూరనుంది.వార్డుల అభివృద్ధి,చార్జ్ ఎక్స్పెండిచర్,జీతభత్యాలు, వాహనాల మెయింటెనెన్స్,గ్రీనరీ వంటి అంచనా వ్యయం రూ.25 కోట్ల 42 లక్షలు కాగా రూ.4 లక్షల 16 వేలు మిగులు బడ్జెట్ ను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకృష్ణ గౌడ్,కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,ఏఈ పృథ్వీరాజ్,అకౌంటెంట్ వెంకట్ రావు,మున్సిపల్ కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,పాల్గొన్నారు.

జహీరాబాద్ కమ్యూనిటీ వైద్యశాలకు రాష్ట్రస్థాయి గుర్తింపు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ కమ్యూనిటీ వైద్యశాలకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న లక్ష్యం పథకంలో రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించిందని కమ్యూనిటీ వైద్యశాల సుప్రిండెంట్ డాక్టర్ శేషు తెలిపారు. నెల రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వానికి చెందిన బందం కమ్యూనిటీ వైద్యశాలను పరిశీలించి రాష్ట్రంలోనే లేబర్ రూమ్ మేటర్ నేటి సెంటర్లో నియమ నిబంధనలు పాటించడంలో పారిశుధ్యంలో మొదటి స్థానంలో నిలిచిందని.. ఈ మేరకు ధ్రువీకరణ పత్రాన్ని కూడా అందించినట్లు తెలిపారు. సహచర సిబ్బంది వైద్యశాల బందం అందరి సహకారంతోనే ఈ అవార్డును సాధించగలిగిగామన్నారు. అవార్డుకు ఎంపిక చేసినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

ఉద్యోగ భద్రత కల్పించి పేస్కేల్ అమలు చేయాలి



నవతెలంగాణ జగదేవపూర్

సిద్దిపేట జిల్లాలోని ఆయా మండలాల్లో ఈ పంచాయతీ వ్యవస్థలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, జిల్లా ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అదనపు లోకల్ బాడీస్ కలెక్టర్ ముజామిల్ ఖాన్ను కలిసి ఈ పంచాయతీ ఆపరేటర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ పంచాయతీ జిల్లా అధ్యక్షులు పులుగారి నవీన్ గౌడ్, గౌరవ అధ్యక్షులు మంద లక్ష్మణ్, సంఘం ప్రధాన కార్యదర్శి బరిగే నర్సింలు, కోశాధికారి సంతోష్, సభ్యులు, పర్శరాములు, రాజేందర్ నాగరాజు,సుభాష్, కిషన్, రాజు, మహిళ నాయకులు శాలిక, ప్రసన్న రాని, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ అడ్వకేసి సొసైటీ మండల అధ్యక్షుడిగా ఆంజనేయులు



నవతెలంగాణ-మర్కుక్

హ్యూమన్ రైట్స్ అడ్వకేసి సొసైటీ మర్కుక్ మండల అధ్యక్షునిగా చేబర్తి గ్రామానికి చెందిన పోయిల ఆంజనేయులును ఆర్టీఐ హ్యూమన్ రైట్స్ అడ్వకేసి సొసైటీ ఫౌండర్ అధ్యక్షులు జంగిలి ప్రశాంత్ కుసుమ కవిత నియమించారు. సోమవారం సికింద్రాబాద్ బోయిగూడలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఆర్టీఐ హ్యూమన్ రైట్స్ అడ్వకేసి సొసైటీ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆర్టీఐ హ్యూమన్ రైట్స్ అడ్వకేసి సొసైటీ ఫౌండర్ అధ్యక్షులు జంగిలి ప్రశాంత్ కుసుమ కవిత, వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు, లీగల్ అడ్వైసర్లు హాజరయ్యారు. మర్కుక్ మండల అధ్యక్షునిగా చేబర్తి గ్రామానికి చెందిన పోయిల ఆంజనేయులు, ఉపాధ్యక్షునిగా పాతూరుకు చెందిన నర్సింలు, గజ్వేల్ డివిజన్ ఉపాధ్యక్షుడిగా రెప్పల స్వామిని. గజ్వేల్ డివిజన్ జాయింట్ సెక్రటరీగా చింతకాయల స్వామిని నియమించారు.

బీరప్ప ఆలయం వద్ద అన్నదానం



నవతెలంగాణ మిరు దొడ్డి

అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని బీజేపీ మండల అధ్యక్షుడు దేవరాజు, జిల్లా కార్యదర్శి బిక్షపతి అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో ఎమ్మెల్యే రఘునందన్ రావు సహకారంతో బీరప్ప మహంకాళి కల్యాణోత్సవ సందర్భంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తొగుట

ఈ నెల 21 నుంచి గోవర్ధనగిరిలో నిర్వహించనున్న కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ రాధాకిషన్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ఘన్పూర్లో కంటి వెలుగు శిబిరం ముగిసిందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారు మొదలు కొని వృద్ధుల వరకు అందరూ కంటి పరీక్షలు చేసుకోవాలని కోరారు.

గోవర్ధనగిరిలో కంటి వెలుగు ప్రారంభం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గోవర్ధనగిరిలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ మాలోతు లక్ష్మీ బీలునాయక్, జడ్పిటిసి భూక్యా మంగా శ్రీనివాస్, సర్పంచ్ పీచర సునీత రాములు ప్రారంభించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య ఆపరేషన్ సదుపాయం అందిస్తున్నారని తెలిపారు. డాక్టర్ గౌతమి, వెంకటలక్ష్మి హెచ్ ఈ, గొర్ల రాజు ఉపసర్పంచ్, గొర్ల సప్న ఎంపీటీసీ, ఏఎన్ఎం వనజ, హెల్త్ అసిస్టెంట్ కొమరయ్య,ఆశాలు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాచైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం
- మెదక్ కేవల్ కిషన్ భవన్లో బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ మెదక్ టౌన్

కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక, సామ్యవాద, లౌకిక న్యాయ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జన చైతన్యబస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం కోరారు.

కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించేందుకు ప్రజాస్వామ్యాన్ని, సామాజిక న్యాయాన్ని కాపాడుకునేందుకు సీపీఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మూడు జనచైతన్య యాత్రలు జరుగుతున్నాయన్నారు. మార్చి 24న నిజామాబాద్ జిల్లాలో మూడోయాత్ర ప్రారంభమై మెదక్ జిల్లాకు 25వ తేదీన జిల్లాలోని రామాయంపేట మండలానికి ఉదయం 10 గంటల వరకు చేరుకుంటుందన్నారు. సోమవారం మెదక్ కేవల్ కిషన్ భవనంలో ప్రచార జన చైతన్య యాత్ర పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతోందన్నారు. 23 కోట్ల మందిని పేదలుగా మార్చారని మండిపడ్డారు. దేశం అంటే అంబానీ, ఆదానీల సొత్తుగా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీగా ఉపయోగించే నిత్యవసర సరుకుల ధరలు నూనెలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ తో సహా అన్ని రకాల రేట్లను మూడు రెట్లు అధికంగా పెంచారని మండిపడ్డారు. 2014లో రూ.410 ఉన్న గ్యాస్ ధర నేడు రూ.1350కి పెరిగిందన్నారు. 25న మెదక్ జిల్లాలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయడానికి జిల్లాలోని కార్మికవర్గం, ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కే నరసమ్మ జిల్లా నాయకులు ప్రవీణ్, జగన్, లచ్చగౌడ్, మోహినుద్దీన్, కమల తదితరులు పాల్గొన్నారు.





అనుమానం పెనుభూతం

- భార్యను గొడ్డలితో నరికి.. ఆపై తానూ ఆత్మహత్య
- అందోల్లో ఘటన

నవతెలంగాణ-జోగిపేట

అనుమానం పెనుభూతమై ఓ కుటుంబాన్ని బలితీసుకుంది. భార్యపై అనుమానంతో గొడ్డలితో నరికి చంపి, ఆపై తానూ ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల పరిధిలోని నాదూలాపూర్ గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. ఆ గ్రామానికి చెందిన ముద్దాయిపేట నారాయణ(55), మల్లమ్మ (50) దంపతులు కొడుకు నరసింహులుతో కలిసి బతుకుదెరువు కోసం గచ్చిబౌలిలో కూలీ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అప్పుడప్పుడు స్వగ్రామం నాదలాపూర్ వచ్చి వెళ్తుండేవారు. తన బంధువుల ఇంట్లో జరిగే వివాహానికి భార్యాభర్తలిద్దరూ ఆదివారం ఉదయం గచ్చిబౌలి నుంచి టేక్మాల్ మండలం అచ్చన్న పల్లిలోకి వచ్చారు. వారికున్న భూమికి సంబంధించిన కౌలు పైసలు తీసుకొని వెళ్దామని అదేరోజు సాయంత్రం వారి స్వగ్రామం నాదులపూర్ చేరుకున్నారు. రాత్రి అక్కడే పడుకున్నారు. ఈ క్రమంలో భార్యపై అనుమానంతో.. నిద్రలో ఉన్న మల్లమ్మ తలపై నారాయణ గొడ్డలితో నరికి చంపేశాడు. ఆపై అదే ఇంట్లో ఉరివేసుకొని తానూ ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న సీఐ నాగరాజు, ఎస్సై సామ్యానాయక్ ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం నిమిత్తం మతదేహాలను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. భార్యా భర్తలిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవని స్థానికులు చెబుతున్నారు. అచ్చనపల్లిలో జరిగిన వివాహంలో కూడా వీరిద్దరి మధ్య గొడవ జరిగినట్లు కొడుకు నరసింహులు తెలిపారు.

విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలి

బాలికలకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండి ఉత్తమ ఫలితాలు సాధించాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యర్థులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం బాలికలు ఆరోగ్యంగా ఉండేందుకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం శిశు ,మహిళల సంరక్షణ కోసం కేసీఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తుందన్నారు. ఇంటర్మీడియట్, పదో తరగతి విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం హుస్నాబాద్ పట్టణంలో రెండు కోట్లతో నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని, రెండు కోట్లతో నిర్మించిన ఉమెన్స్ మేనేజ్మెంట్ హాస్టల్ను పరిశీలించారు. భవనాల నిర్మాణం పూర్తయిందని మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయి రెడ్డి రాజా రెడ్డి,మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అయిలేని అనిత , కౌన్సిలర్ బోజు రమాదేవి రవిందర్ , చిట్టి గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు జిన్నారం రానున్న ఎమ్మెల్యే



నవ తెలంగాణ జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో ఈనెల 21న ఉదయం 10 గంటలకు స్థానిక ఎస్ఆర్ఎస్ గార్డెన్ లో నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి పటాన్చెరువు శాసనసభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరవుతున్నారని జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు నాయి కోటి రాజేష్ సోమవారం తెలిపారు .నాయకులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అశ్రునయనాల మధ్య సతీష్ అంత్యక్రియలు

- జనసంద్రంగా మారిన పస్తాపూర్







నవతెలంగాణ-జహీరాబాద్

వందలాది మంది అభిమానుల అశ్రునయనాల మధ్య సోమవారం డీడీఎస్ మాజీ డైరెక్టర్ పి.వి సతీష్ అంత్యక్రియలు జరిగాయి. ఆయన కడసారి చూపు కోసం జనం తండోపతండోపాలుగా రావడంతో.. పస్తాపూర్ జనసంద్రంగా మారింది. అనారోగ్యంతో బాధపడు తున్న ఆయన ఆదివారం తుది శ్వాస విడిచిన విషయం విదితమే. సోమవారం పస్తాపూర్ గ్రామంలో గల డీడీఎస్ వ్యవసాయ క్షేత్రం వద్ద ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఉదయం నుంచే వివిధ గ్రామాల నుంచి డీడీఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. దీంతో పస్తాపూర్ గ్రామం మొత్తం శోకసంద్రంగా మారింది. జిల్లాలోని వివిధ సంగాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సతీష్ పార్థివదేహం వద్ద పూలుజల్లి నివాళ్లు అర్పించారు. గత 35 ఏండ్లుగా జహీరాబాద్ ప్రాంతంలో ఉండి.. పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి ఎంతోమందికి ఉపాధి బాటలు చూపించారని ఆయన అభిమానులు కొనియాడారు. సంఘం సభ్యుల్లో ఏ ఒక్కరికీ కష్టం వచ్చినా.. నేనున్నా అంటూ భరోసాను కల్పించేవారని కన్నీటిపర్యంతం అయ్యారు. ఇక్కడి ప్రజల్లో ప్రతీ విషయాన్ని ప్రశ్నించే తత్వాన్ని పెంచిన ఘనత సతీష్కే దక్కుతుం దన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంతో పాటు అందోల్ నియోజకవర్గంలలోని నిరక్షరాస్యులైన దళిత మహిళలు ఆర్థికంగా ఎదుగడానికి, సామాజిక ఉద్యమానికి, మహిళల హక్కులకోసం, అత్తల వేదింపులను నిలుపుదల చేయుటకు అత్తకోడండ్ల సంఘాలను ఏర్పాటు చేసి వారి మధ్య సమన్వయం కోసం ఆయన చేసిన కృషి ఎంతో ఆదర్శనీయమన్నారు. అంతేకా కుండా నాడు దళితులకు భూములను కోనుగోలు చేసి ఇవ్వడంతో పాటు.. వారి చిన్నారుల్లో పౌష్టికతను పేంచేందకు ఎంతో కృషి చేశాడని గుర్తు చేసుకున్నారు. ఇలా ఆయన చేసిన ప్రతీ సేవ నెమరువేసుకుంటూ ఆయన చివరి యాత్రను సాగించారు. ఉదయం 11 గంటలకు డీడీఎస్ కార్యాలయం నుంచి బయలుదేరిన ర్యాలీ.. గ్రామాల్లోని వీధుల గుండా సాగుతూ.. డీడీఎస్ వ్యవసాయ క్షేత్రానికి చేరింది. ఈ అంతిమయాత్రలో డీడీఎస్ కార్యలయ సిబ్బందితో పాటు వివిద సంఘాల నాయకులు డా. శివబాబు, డా.విజయలక్ష్మి, ఐ. ప్రతాప్ కుమార్, అల్లాడి వీరేశంగుప్తా, మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సిములు , రాంచందర్ బీం వంశీ, మాణిక్యం, శ్రీనివాస్ రేడ్డి, సురేష్, ఎసు, రోజమ్మ, నర్సమ్మ, మయురి, చిన్నానర్సమ్మ, సంజీవ్, రాజమనియమ్మ, ప్రేమ్, రోజమ్మ, తెజస్విని,మోగులమ్మ తధితరులు పాల్గొన్నారు.

సతీష్ మతి పట్ల పలువురు ప్రముఖుల సంతాపం

డీడీఎస్ డైరెక్టర్ పి.వి సతీష్ మతి పట్ల ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీశ్రావు, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎంపీ బీబీ పాటిల్లు సంతాపాన్ని ప్రకటించారు.

ముగిసిన మల్లన్న బ్రహ్మోత్సవాలు



నవ తెలంగాణ కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం అర్ధరాత్రినుంచి సోమవారం వేకువజామున వరకు నిర్వహించిన అగ్నిగుండాల కార్యక్రమంతో ముగిసాయి. మల్లన్న బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం మార్గశిర మాసం చివరి ఆదివారం (సంక్రాంతి తరువాత వచ్చే ఆదివారం)తో మొదలై పాల్గున మాసం చివరి ఆదివారం (ఉగాది ముందు వచ్చే ఆదివారం) వరకు మూడు నెలల పాటు జాతర వైభవోపేతంగా జరుగుతాయి..సంక్రాంతి తరువాత వచ్చే మొదటి ఆదివారాన్ని పట్నం వారంగా రెండో ఆదివారాన్ని లష్కరువారంగా, మహా శివరాత్రికి లింగోద్భవకాలంలో ఒగ్గు పూజరుల ఆధ్వర్యంలో తోట బావి వద్ద 41 వరుసలతో పెద్ద పట్నం చివరి ఆదివారం శ్రీమల్లికార్జున స్వామికి అగ్నిగుండాలు నిర్వహించడంతో జాతర బ్రహ్మోత్సవాలు ముగుసాయి. ఈసంవత్సరం 9 వారాలు కొనసాగిన జాతర బ్రహ్మోత్సవాల్లో సుమారు 10 లక్షల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్లు సమాచారం దర్శనానికి తెలంగాణ భక్తులతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిస్సా, చత్తీష్ ఘడ్ భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర బ్రహెూత్సవాల సమయంతో స్వామి వారికి భారీగా ఆదాయం చెల్లించుకున్నారు. జాతర బ్రహెూత్సవాల సమయంతో స్వామి వారికి భారీగా ఆదాయం సమకూరింది. హుండీ, బుకింగ్ ద్వార జాతర 9 వారాలలో సుమారు 8కోట్ల వరకు ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. జాతర ముగియడంతో భక్తులు ఇంటి దారి పట్టారు.

భారీగా హాజరైన భక్తులు

మల్లికార్జున స్వామి బ్రహెూత్సవాల్లో భాగంగా అత్యంత కీలక మైన అగ్నిగుండాలు ఉత్కంఠ భరితంగా సాగింది. ఆలయ వర్గాలు నిర్వహించిన అగ్ని గుండాల కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరై అగ్నిగుండాలను దాటారు . ఆలయ ఈఓ, అర్చకులు, పాలక మండలి ఆధ్వర్యంలోకార్యక్రమం ఆదివారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమై సోమవారం వేకువజామున వరకు స్వామి వారి కల్యాణ వేదిక ప్రాంగణంలో 7.15గంటలకు వీరభద్ర ప్రస్తాయం, భద్రకాళి పూజ, 12 గంటలకు అగ్నిగుండాల ప్రజ్వలన కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం 5 గంటలకు గురుపూజ, బలిహరణ, అగ్నిగుండాల ప్రవేశం, విజయోత్సవం, ఉదయం 11 గంటలకు స్వామి అమ్మవార్లకు ఏకాదశ రుద్రభిషేకం, మహామంగళహారతి, మంత్రపుష్పం అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆలయవర్గాలు వీరశైవ ఆగమ శాస్త్ర పద్ధతిలో అగ్నిగుండాల కార్యక్రమాన్నిఅత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ గీస భిక్షపతి, ఈఓ బాలాజీ ఏఈఓ అంజయ్య, అడిషనల్ డీసీపీ (అడ్మిన్)మహేందర్, చేర్యాల సీఐ సత్యనారయణరెడ్డి కొమురవెల్లి ఎస్ ఐ చంద్రమోహనాయాదవ్ ఆలయ ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది ఆలయ ప్రధానార్చకులు మహాదేవునిమల్లికార్జున్, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి



నవతెలంగాణ మెదక్ రూరల్

'ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి. ప్రతి సమస్యను పరిష్కరించాలి. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే స్పందించి పరిష్కరించాలి' అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన ఫిర్యాదీదారుల నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, డీఆర్డీఓ శ్రీనివాస్లతో కలిసి 81 వినతులు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా ధరణి, భూ సమస్యలు, భూమి సర్వే, పోడుభూములకు సంబంధించి 46 వినతులు వచ్చాయి. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఆసరా పింఛన్లు, రేషన్ కార్డు, జిల్లా విద్యా శాఖ, పంచాయతీ రాజ్ , ఎస్సి సంక్షేమం, తదితర శాఖలకు సంబంధించి వివిధ ఫిర్యాదులందాయి అని తెలిపారు ధరణి, భూ సమస్యలకు సంబంధించిన వినతులను రెవెన్యూ అధికారులకు అందజేస్తూ ఫిర్యాది దారుడు ఇచ్చిన వినతులపై మళ్లి తిరిగి రాకుండా వారికి సరైన పరిష్కార మార్గం చూపాలని లేదా మార్గనిర్దేశం చేయాలన్నారు. అవసరమైన వాటికి సంబంధించి సంబంధిత మండల తహశీల్దార్ ల నుండి నివేదికలు తెప్పించుకొని పరిష్కారం చేయాలని తెలిపారు రెవిన్యూ పరిధిలోలేని ఆస్తి తగాదాలు, తదితర వాటికి న్యాయస్థానాన్ని ఆశ్రయించవలసినదిగా ఫిర్యాదీదారులకు సూచించాలన్నారు. మిగతా వినతులను ఆయా అధికారులకు అందజేస్తూ త్వరితగతిన పరిష్కరిస్తూ ప్రజావాణి వెబ్ సైట్ లో వివరాలు పొందుపరచాలని సూచించారు. సమావేశంలో జిల్లా అధికారులు సాయిబాబ, శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, జెంలా నాయక్, రజాక్, వేణు గోపాల్ రావు, రవి ప్రసాద్, జానకి రామ్ సాగర్, విజయలక్ష్మి, కరుణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



నవ తెలంగాణ కొండపాక

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం సమీపంలో కోర్టు కాంప్లెక్స్ కోసం కేటాయించిన ప్రాంతానికి రాజీవ్ రహదారిని కలుపుతూ చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను సోమవారం క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్పాటిల్ పరిశీలించారు. అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏడీ సర్వేయర్ వినయ్కుమార్ మ్యాప్ను చూపిస్తూ వివరించారు. రోడ్డు నిర్మాణానికి మార్కింగ్ ఇచ్చారు. సుడా అధికారులు, ఆర్అండ్బీ అధికారులు సమన్వయంతో పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సుడా వైస్ చైర్మన్ రమణాచారి, అర్అండ్బీ ఈఈ సుదర్శన్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

దేశ వ్యాప్తంగా తెలంగాణ పథకాలు అందించడమే కేసీఆర్ లక్ష్యం



జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నవతెలంగాణ-మద్దూరు

భారతదేశవ్యాప్తంగా తెలంగాణ సంక్షేమ పథకాలు అందించడం కోసమే సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించారని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. మద్దూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని చూసి బీజేపీ కాంగ్రెస్ నాయకులు ఓర్వడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్పై అనేక కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. మూడోసారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ కార్యకర్తలు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం టిఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం రేబర్తి పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి సర్పంచ్ల ఫోరం మద్దూరు మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి ఎంతో కృషి



నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తోందని మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్రెడ్డి అన్నారు. సోమవారం నంగునూరు మండల సమైక్య కార్యాలయంలో సొసైటీ చైర్మన్లు కోల రమేష్గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షుడు కిష్టారెడ్డితో కలిసి మహిళలకు వడ్డీలేని రుణాల పత్రాలను అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన మాట కట్టుబడి 850 గ్రూపులకు రూ.1.71 కోట్లు వడ్డీలు తిరిగి సంఘాల పొదుపు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్, ఏపీఎం ఆంజనేయులు, డీఎంజీ వేణు, సీసీలు శ్రీనివాస్, లింగం, శ్రీనివాసరెడ్డి, మల్లేశం, సాయిలు, సిబ్బంది ముజామిల్, బాలరాజు, మహిళలు వనజ, భవాని, పద్మ, ఆయా గ్రామా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలి



నవ తెలంగాణ కొండపాక

ప్రజావాణికి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయ ఏవో అబ్దుల్ రెహమాన్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో డీఆర్ఓ లక్ష్మి కిరణ్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, రెండు పడక గదుల ఇండ్లు, ఆసరా పింఛన్లు ఇతరత్రా మొత్తం కలిపి 50 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్లో న్యాయవాదుల నిరసన ర్యాలీ



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్లో సబ్ కోర్టు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్రావు మాట ఇచ్చి తప్పడమే కాకుండా సిద్దిపేటకు తరలించుకుపోవడంతో స్థానిక న్యాయవాదులు సోమవారం గజ్వేల్ పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. కోర్టు ముందు న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు, నల్ల జెండాలతో నిరసన తెలిపారు. రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రెండో రోజు కోర్టు నుంచి స్థానిక ఇంద్ర పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నెలల క్రితం స్థానిక న్యాయవాదులు గజ్వేల్కు సబ్ కోర్టు కావాలని రిలే నిరాహార దీక్షలు చేయగా స్థానిక నాయకులు ప్రతాప్ రెడ్డి, మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రి హరీశ్రావును, న్యాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వగా గజ్వేల్కు త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చి నిరాహార దీక్షలు విరమించుకోవాలని సూచించినట్టు న్యాయవాదులు పేర్కొన్నారు. మంత్రుల మీద ఉన్న గౌరవంతో నమ్మి తాము రిలే నిరాహార దీక్షలు విరమించుకున్నామన్నారు. చివరకు సబ్ కోర్టు సిద్దిపేటకు తరలిపోవడంతో మరో 50 సంవత్సరాల వరకు గజ్వేల్కు సబ్ కోర్టు మంజూరు రాదని న్యాయవాదులు ఆందోళన చెందారు. ముఖ్యమంత్రి కెసిఆర్ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. గజ్వేల్ కోర్టు విషయంలో వివక్ష చూపుతున్నారని వారు ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పార్థసారథి రాజు, అధ్యక్షుడు మాజీ అధ్యక్షుడు గోపాలరావు, వల్లం కొండ శ్రీనివాస్, వనం భాస్కర్, పెద్దిరెడ్డి అశోక్ రెడ్డి, బాలయ్య గారు వెన్నెల స్వామి నరేష్ చారి ప్రశాంత్ కుమార్ శివుని ఎల్లయ్య పోలోజు నరసింహ చారి అబ్దుల్ గఫార్ ఇర్ఫాన్ మహమ్మద్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం హర్షణీయం



నవ తెలంగాణ మిరు దొడ్డి

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం హర్షణీయమని ఎంఈఓ ప్రభుదాస్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు అన్నారు. మానవతా దృక్పథంతో వ్యాపారవేత్త కైలాసం విద్యార్థులకు అంబలి అందిస్తామన్నారు. మిరుదొడ్డి మండలం కాసులాబాద్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, చెప్యాల గ్రామానికి చెందిన వ్యాపారవేత్త కైలాసం అంబలి కేంద్రం ఏర్పాటు చేసి అంబలి ఉచితంగా అందజేశారు. అంబలి కేంద్రాన్ని స్థానిక ఎంఈఓ ప్రభుదాస్ తో పాటు సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు విద్యార్థులకు అంబలిని అందజేశారు. గ్రామంలోని జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలలో ఉన్నటువంటి 250 మంది విద్యార్థులకు ఉచితంగా ప్రతిరోజు అంబలిని అందించడం జరుగుతుందని కైలాసం తెలిపారు.. విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం అందిస్తున్న వ్యాపారవేత్త కైలాసంకు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రముఖులకు వెంకటేశ్వర స్వామి జాతర ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-హత్నూర



మండలంలోని సికిండ్లపూర్ గ్రామంలో జరగబోయే శ్రీ వెంకటేశ్వర జాతర కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని సోమవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందుజేసినట్టు మాజీ సర్పంచ్ మాయిని శ్రీకాంత్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 23 నుండి జాతర ప్రారంభం అవుతుందన్నారు. స్వామి వారి కళ్యాణం, బండ్లు, బోనాలు తదితర కార్యక్రమాలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరేందర్, మహేందర్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, ప్రభాకర్ గౌడ్, ప్రశాంత్, వీరేశం తదితరులు ఉన్నారు

మెరుగైన వైద్యం కోసం ఎల్.ఓ.సి అందజేత

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



మెరుగైన వైద్య సాయం నిమిత్తం లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన ఎల్వోసీ పత్రాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో సోమవారం అందజేశారు. బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీకి చెందిన తిరుపతిరెడ్డి అనే వ్యక్తి గుండె ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు బాధితుడికి ప్రభుత్వం ద్వారా మంజూరైన ఎల్వోసి పత్రాలను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే జీఎంఆర్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వి.హనుమంత్ రెడ్డి (బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు), కౌన్సిలర్ గోపాలమ్మ, స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు కోసం ఔత్సాహిక చేనేత కళాకారుల నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు జిల్లా చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు విజయలక్ష్మి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డు చేనేత కళాకారులకు, చేనేత డిజైనర్లకు వారి వృత్తి నైపుణ్యత, ప్రత్యేకతల ఆధారంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అవార్డు గ్రహీతలకు 25 వేల రూపాయల నగదు, మెమెంటో, సర్టిఫికెట్‌తో సన్మానిస్తారని తెలిపారు. చేనేత కళాకారులు 31 డిసెంబర్, 2022 నాటికి 30 ఏండ్ల వయసు కలిగి, చేనేత రంగంలో 10 ఏండ్ల అనుభవం గల వారు అర్హులని, అదేవిధంగా చేనేత డిజైనర్లకు 31 డిసెంబర్ 2022 నాటికి 25 ఏండ్ల వయస్సు కలిగి, చేనేత డిజైన్స్ రంగంలో ఐదు సంవత్సరాల అనుభవం గల వారు అర్హులన్నారు. అర్హత, ఆసక్తి గల ఒత్సాహికులు నిర్ణీత దరఖాస్తు ఫారంలో పూర్తి వివరాలను నింపి, నైపుణ్యతను చాటే నమూనాలను (శాంపిల్స్) సంగారెడ్డి కలెక్టరేట్లోని చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు కార్యాలయంలో ఏప్రిల్, 15లోగాసమర్పించాలని ఆమె సూచించారు. దరఖాస్తు ఫారం, ఇతర వివరాల కోసం అదే కార్యాలయంలో సంప్రదించవచ్చని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని చేనేత కళాకారులు, చేనేత డిజైనర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



పేదోళ్లకు భరోసాగా సీఎం రిలీఫ్ ఫండ్

నవతెలంగాణ-హత్నూర

సీఎం రిలీఫ్ ఫండ్ పేదోళ్లకు భరోసా నిలుస్తున్నదని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని సికిండ్లపూర్ గ్రామానికి చెందిన బచ్చన్న గారి సావిత్రికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.60 వేల చెక్కును.. వారి కుటుంబ సభ్యులకు సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో సునిత లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదోళ్లకు ఎప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ మాయని శ్రీకాంత్, వీరేందర్, ఇబ్రహీం, మహేందర్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, ప్రభాకర్ గౌడ్, ప్రశాంత్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.



రైతు వ్యతిరేక విధానాలు విరమించుకోవాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణం విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు జి.సాయిలు డిమాండ్ చేశారు. అఖిల భారత సంఘాల పిలుపులో భాగంగా రాష్ట్రంలో సీఐటీయూ, తెలంగాణ రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో.. గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా కేంద్రాల వరకు విస్తృత ప్రచారం జరుపుతు న్నామన్నారు. ఏప్రిల్ 5న జరిగే ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ జీపు యాత్రలో మండల సీఐటీయూ అధ్యక్షులు సంగ య్య, ఐకెపి విఓఏల సంఘం అధ్యక్షుడు నాగేందర్, మిషన్ భగీరథ, కార్మిక సం ఘం అధ్యక్షుడు బిచ్చప్ప, పంచాయతీ కార్మిక సంఘాల అధ్యక్షుడు ఆనంద్ పాల్గొన్నారు.



ఘనంగా ఈటల జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-జిన్నారం

మాజీ మంత్రి, ప్రస్తుత హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలను బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో పటాన్చెరు అసెంబ్లీ మాజీ కన్వీనర్, సంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, రాజిరెడ్డిల నేతృత్వంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించి.. అనంతరం స్వరాష్ట్రంలో మంత్రిగానూ బాధ్యతలు చేపట్టి పేదల అభ్యున్నతికి రాజేందర్ కృషి చేశారని కొనియాడారు. పార్టీ మండలాధ్యక్షుడు రాజిరెడ్డి, రైతు నేత కుర్వల్ నర్సింగ్ రావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి దోమడుగు రమేష్,రాజుగౌడ్, సోలాక్‌పల్లి వార్డు సభ్యుడు జగన్ రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు మల్లేష్, యాదగిరి, అశోక్ తదితరులుపాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పెద్దమ్మగూడ వీర హనుమాన్ ఆలయ నిర్మాణంలో భాగంగా స్లాబ్ పనులకు పటాన్చెరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత నందీశ్వర్‌గౌడ్ సాయం అందించినట్లు బీజేపీ శ్రేణులు సోమవారం తెలిపాయి. బీజేపీ సీనియర్ నేత వంగేటి ప్రతాపరెడ్డి నేతృత్వంలో పెద్దమ్మ గూడెం బీజేపీ శ్రేణులు ఆలయ నిర్మాణానికి సహకారం అందించాల్సిందిగా నందీశ్వర్‌గౌడ్‌కు విజ్ఞప్తి చేయగానే.. ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి సాయం అందించారన్నారు. ఈ మేరకు స్లాబ్ నిర్మాణ పనుల తీరును స్థానిక బిజెపి నాయకులు, నందీశ్వర్ గౌడ్ యువసేన ప్రతినిధులు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో సంగారెడ్డి జిల్లా బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి వంగేటి ప్రతాప్ రెడ్డి, నాయకులు ఎల్లన్న గారి వెంకటేష్ యాదవ్, ఎల్లన్న గారి యాదగిరి యాదవ్, ఎర్రంతగారి బిక్షపతి యాదవ్, ఎర్రంతగారు కృష్ణ యాదవ్, ఎర్రంతగారి శ్రీనివాస్ యాదవ్,పర్వ సర్వయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోండి

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- నిధులను సద్వినియోగం చేసుకోవడంలో కొన్ని పంచాయతీల వెనుకబాటు

నవతెలంగాణ-పటాన్‌చెరు

గ్రామాలభివృద్ధికి ప్రభుత్వం అందజేస్తున్న నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులకు ప్రజాప్రతినిధులకు సూచించారు. పటాన్‌చెరు ఎంపీపీ సుష్మ శ్రీ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగిన పటాన్ చెరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, సీడీఎఫ్ ద్వారా మంజూరైన నిధులను సద్విని యోగం చేసుకోవడంలో పలు గ్రామపంచాయతీలు వెనుకబడి ఉండడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. సంభందిత గ్రామ సర్పంచులు, పాలకమండలి సభ్యులు, అధికారులు సత్వరమే నిధుల వినియోగానికి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఎస్ఆర్ఈజీఎస్ నిధుల వినియోగంలో పటాన్ చెరు నియోజకవర్గం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ఖాళీ స్థలం ఉండి ఇల్లు కట్టుకునే నిరుపేదలకు ప్రభుత్వం త్వరలోనే మూడు లక్షల రూపాయలు అందించనుందని తెలిపారు. దళితుల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన దళిత బందును సైతం నియోజకవర్గ వ్యాప్తంగా అందించనున్నట్లు తెలిపారు. ఇస్నాపూర్, రుద్రారం ముత్తంగి, చిట్కుల్ తదితర ప్రాంతాల్లో గంజాయి క్రయ విక్రయాలు పెద్ద ఎత్తున సాగుతున్నాయని స్థానిక ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకుని రాగా, గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. క్రిమినల్ కేసులు నమోదు చేసి, పూర్తిస్థాయిలో కట్టడి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, తహసిల్దార్ పరమేశం, ఎంపీడీవో బన్సీలాల్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



మహిళల ఆర్థిక అభ్యున్నతిలో సెర్ప్ కార్మికులది కీలక పాత్ర : ఎమ్మెల్యే జీఎంఆర్



రాష్ట్రంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగులు(సెర్ప్)కు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా నూతన పే స్కేల్‌ను చేస్తూ సీఎం కేసీఆర్ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ సెర్ప్ ఉద్యోగుల ఆధ్వర్యంలో పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం ప్రభుత్వ రంగంలో కాంట్రాక్టు ఉద్యోగుల వ్యవస్థ ఉండకూడదన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కాంట్రాక్టర్ ఉద్యోగులను పర్మినెంట్ చేయడంతో పాటు, లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక అభ్యున్నతిని సాధించడంలో సెర్ప్ ఉద్యోగుల పాత్ర కీలకమైనదన్నారు. నూతన పే స్కేల్ అమలు చేసి వారి జీవితాల్లో నూతన వెలుగులు నింపారన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, ఆయా మండలాల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు శ్రీనివాస్, శివకుమార్, నరేందర్, మధులత, తదితరులు పాల్గొన్నారు.



మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని వీరారెడ్డిపల్లి మధిర గ్రామం మొల్లగూడెంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మండల ప్రజా ప్రతినిధులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. మారుమూల గ్రామాల్లో దేశ మార్గదర్శకుల విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం ఎంతో శుభసూచకమన్నారు. అనంతరం కానుకుంట గ్రామంలో నూతన మినీ ఫంక్షన్ హాల్‌ను గూడెం మహిపాల్ రెడ్డి మండల ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంచు రేణుక స్వామి, ఎంపీటీసీ పార్వతమ్మ, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, నాయకులు సద్ది విజయభాస్కర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ఎన్ వెంకటేష్ గౌడ్, అలెటి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు దోమడుగు శంకర్, హనుమంత్ రెడ్డి, విశాల్ గౌడ్, దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



పోషణ పక్వాడ వారోత్సవాలు

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని దోమడుగు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో సోమవారం అంగన్వాడీ టీచర్లో పోషణ పక్వాడ వారోత్సవాల ప్రతిజ్ఞ స్వీకారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ కవిత మాట్లాడుతూ.. సోమవారం నుంచి పది రోజుల వరకు కిశోర విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అనంతరం వంటల పోటీలు, చిరుధాన్యాలు, కిచెన్ గార్డెన్, తదితర అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భూలక్ష్మి ఫాతిమా, నాగేశ్వరి, ప్రమీల, పోచమ్మ, పద్మ, సునీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నోటి ఆరోగ్యమే సంపూర్ణ ఆరోగ్యం

- పముఖ దంత వైద్యులు డాక్టర్ రాము నోముల

నవతెలంగాణ-పటాన్‌చెరు

నోటి ఆరోగ్యం సాధారణ ఆరోగ్యంతో ముడిపడి ఉంటుందని, జీవన నాణ్యతను (శారీరక, సామాజిక, మానసిక) ప్రభావితం చేస్తుందని ప్రముఖ దంత వైద్యుడు డాక్టర్ రాము నోముల అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో సోమవారం నిర్వహించిన 'ప్రపంచ నోటి ఆరోగ్యం దినోత్సవం'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దీనిని పురస్కరించుకుని రుద్రారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఓరల్ హెల్త్ అవేర్నెస్ క్యాంపుతో పాటు గీతం ఫార్మసీ విద్యార్థులతో ఆతిథ్య ఉపన్యాసం నిర్వహించారు. నోటి నుంచి వచ్చే బ్యాక్టీరియా నేరుగా లాలాజలం, రక్తం ద్వారా గుండెలోకి ప్రవేశిస్తుందని, దీనివల్ల గుండెల్లో మంట వస్తుందని, దీనిని బాక్టీరియల్ ఎండోకార్డిటిస్ అంటారన్నారు. నోటి పరిశుభ్రతను పాటించాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని వర్ధమాన ఫార్మసిస్టుకు ఆయన ఉద్బోధించారు. మంచి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి నోరు కూడా ఒక సాధనమని, చక్కగా మాటాడడం, హాయిగా నవ్వడం, రుచి చూడటం, సరైన పోషకాహారాన్ని జీర్ణించుకోవడంపై నోటి ఆరోగ్యం ప్రభావం చూపుతుందని డాక్టర్ రాము వివరించారు. జిగ్గ ఉండే బ్రష్ ను పళ్ల తోమడానికి ఎంపిక చేసుకోవాలని, మూడు నుంచి ఐదు నిముషాల లోపు పళ్లను తోమడం ముగించాలని, త్వరత్వరగా బ్రష్ చేయకూడదని ఆయన సూచించారు. డీ-మినరలైజేషన్ ఇన్ఫెక్షన్ కు దారితీస్తుందని, దాని ఫలితంగా చిగుళ్లకు కావిటీ (గుల్ల ఏర్పడడం), తద్వారా చికాకులు ఏర్పడతాయన్నారు. ఇది రక్తస్రావం, పళ్లూడడానికి దారితీస్తుందని చెప్పారు. అధిక మద్యసేవనం, మాదకద్రవ్యాల వినియోగం, ధూమపానం దంతక్షయాన్ని పెంచుతుందని, ఇది కొన్నిరకాల నోటి క్యాన్సర్ కు దారితీయడమే గాక పళ్లు ఊడిపోవడానికి కూడా దారితీస్తుందన్నారు. వాటిని మానుకోవడంతో పాటు చక్కెర పదార్థాలను పరిమితంగా భుజించాలన్నారు. రోజుకు రెండుసార్లు పళ్ల తోముకోవాలని, పడుకునే ముందు లేదా భోజనం తరువాత నీరు పుక్కిలించి ఉమ్మాలని, ఆర్వో నీటితో కాకుండా కుళాయి ద్వారా వచ్చే మునిసిపల్ నీటితో దంతావధానం చేసుకోవాలని, ఆరోగ్యకరమైన భోజనం. చేయాలని, తీపి పదార్థాలను పరిమితంగా తీసుకోవాలని, ఎక్కువ నీటిని తాగడంతో పాటు ఏడాదికి ఒక్కసారైనా వైద్యులచే దంత పరీక్షలు చేయిం చుకోవడం ద్వారా దంతక్షయాన్ని నివారించవచ్చని డాక్టర్ రాము నోముల వివరించారు.కాస్మెటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్ టి.మధాలస మాట్లాడుతూ.. ధూమపానం, పొగాకు నమలడం అనేక ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తుందని, అందువల్ల వాటికి దూరంగా ఉండడమే మేలని హితవు పలి కారు. తొలుత, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివ కుమార్ అతిథులను స్వాగతించి, సత్కరిం చారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ సీహెచ్. పవన్ కుమార్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో పలు వురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. దాదాపు 200 మం ది రుద్రారం పాఠశాల విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు.



విద్యార్థి దశ చాలా అమూల్యమైంది

నవతెలంగాణ-జహీరాబాద్

మనిషి జీవితంలో విద్యార్థి దశ చాలా అమూల్యమైందని.. ఆ దశలో ఎవరైతే సన్మార్గంలో నడిచి ఉన్నత విద్యను అభ్యసిస్తారో.. వారే వారి జీవితంలో రాణించగలుగుతారని జిల్లా ఎస్పీ రమణ కుమార్ అన్నారు. సోమవారం రంజోల్‌లోని కేతకి సంగమేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. ఝరాసంఘంలో గత నెలలో జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలకు సేవలు అందించినదుకు ఎన్‌సీసీ విద్యార్థులను అభినందిస్తూ ప్రశంశ పత్రాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాలలో ఎలాంటి ర్యాగింగ్ చేయోద్దని, ర్యాగిన్ చేస్తే జరిగే పరిణామాల గురించి, ర్యాగింగ్ చట్టాల గురించి వివరించారు. ర్యాగింగ్ చేస్తే కఠిన శిక్షలు పడతాయన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి అంశాల గురించి, బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన ఓటిపి వ్యక్తి గత పాస్వర్డ్ యూపీఐ నెంబర్ నెంబర్ ఎవ్వరికి తెలియజేయోద్దన్నారు. కష్ట పడకుండా డబ్బులు ఉచితంగా రావు అని, లక్కీ లాటరి వంటి వాటిని నమ్మోద్దన్నారు. ఆన్లైన్ యాప్‌లలో ఏలాంటి లోన్స్ తీసుకోకూడదని, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ మాట్లాడొద్దన్నారు. ఓఎల్ఎక్స్ వంటి వాటిలో ఆన్లైన్ షాపింగ్ చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏదైనా సైబర్ క్రైమ్ బారిన పడితే 1930 నెంబర్‌కు 24 గంటలలోపు పిర్యాదు చేస్తే.. లోన్ డబ్బులను రికవరీ చేయొచ్చన్నారు. చిన్నపిల్ల పైన జరిగే నేరాల గురించి అవగాహన కల్పించారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో పోలీసు అవసరం ఉన్నప్పుడు 100 నెంబర్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. జహీరాబాద్ డీఎస్పీ వి.రఘు, సీఐ తోట భూపతి, జహీరాబాద్ రూరల్, ఝరాసంగం ఎస్ఐలు పరమేశ్వర్ రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా కంటి వెలుగు

నవతెలంగాణ-జిన్నారం

రాష్ట్రంలో వంద శాతం అంధత్వ నివారణే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని.. అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండల పరిధిలోని నల్తూరులో సోమవారం ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అలాగే ఊట్ల గ్రామపంచాయతీ పరిధిలోని దాది గూడెంలో రూ.15 లక్షల ఎస్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించతల పెట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోని మొట్టమొదటిసారిగా ప్రజలందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించేందుకు కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రతీ గ్రామంలో ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు పూర్తయ్యే వరకు శిబిరాలు కొనసాగుతాయన్నారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అక్కడికక్కడే అద్దాలు పంపిణీ చేయడంతో పాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా ప్రతి గ్రామంలో సీసీరోడ్లు నిర్మిస్తున్నామన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి మంజూరు చేసిన ప్రతి పైసాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పనుల విజయవంతానికి అందరూ కలిసకట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేష్ గౌడ్, ఊట్ల గ్రామ పంచయతీ సర్పంచ్ ఆంజనేయులు, నల్తూర్ సర్పంచ్ జనార్ధన్, ఊట్ల మాజీ సర్పంచ్ జింకల శివ రాజ్ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాజేష్, భీమ్రావ్, శాతవర్మారెడ్డి, శ్రీశైలం, కృష్ణ,కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం



నవతెలంగాణ-జహీరాబాద్

కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతీ ఒక్కరూ ముక్త కంఠంతో ప్రతి ఘటించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్ పిలుపునిచ్చారు. ఈ మేరకు చలో ఢిల్లీ ఉద్యమాన్ని విజయ వంతం చేసేందుకు నిర్వహిస్తున్న జీపు జాతను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తూ.. ప్రజల్లో వ్యతిరేకత వస్తే మతోన్మాదానికి పాల్పడుతున్నదని ఆరోపిం చారు. కొన్నేండ్ల కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి.. కార్మికుల పొట్ట కొడు తున్నదన్నారు. ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్‌లో నిధు లు తగ్గించి పేదల వ్యతిరేక ప్రభుత్వంగా మారింద న్నారు. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు తగ్గినా, రష్యా నుంచి తక్కువ ధరకే ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నా.. పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించకపోగా రోజురోజుకు పెంచు కుంటూ పోతున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్ప టికైనా నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లు 2022ను ఉపసం హరణ చేసుకోవా లన్నారు. గ్రామీణ ఉపాధి హామీ కూలీల కు రోజుకు రూ.600 కూలి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్ర మానికి అధ్యక్షత వహించిన వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి రాంచందర్ మాట్లాడుతూ.. కరోనా లాంటి కష్టకాలంలో కూడా దేశంలో ఎంతో మందికి ఉపాధి కలిగించిన ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం నేరుగా రూ.20వేల కోట్లు తగ్గించడం సరికాదన్నారు. దీంతో భవి ష్యత్తులో వ్యవసాయ కూలీలకు పని దినాలు దొరికే పరిస్థితి లేదన్నారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేసామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్య దర్శులు నరసింహారెడ్డి, రాజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నర్సింలు తుల్జారాం, నరేష్, లక్ష్మణ్‌తోపాటు 3 సంఘాల నాయకులు సంగన్న మల్లారెడ్డి, నర్సింలు, బక్కన్న రాజిరెడ్డి, కానకరెడ్డి, పందిరి హాజరయ్యారు.

బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద విధానాలను ఎండగడతాం

- ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మాణిక్



నవతెలంగాణ-నారాయణఖేడ్

బీజేపీ-ఆర్ఎస్ఎస్ మతోన్మాద విధానాలను ఎండగడతామని, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధా నాలపై ప్రజల్లో చైతన్యం కలిగిం చేందుకు సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర చేపట్టినట్టు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ అన్నారు. ఈ మేరకు ఖేడ్‌లో జనచైతన్య యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి 24న నిజామాబాద్లో యాత్ర ప్రారంభానికి సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు మాజీ ఎంపీ విజయ రాఘవన్ హాజరవుతు న్నారన్నారు. ఈ యాత్ర నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ మహబూబ్ నగర్, నారాయణపేట, గద్వాల్, వనపర్తి, నాగర్ కర్నూల్, హైదరాబాద్ జిల్లాల గుండా ప్రయాణించి మార్చి 29న హైదరాబాదులో ముగ ుస్తుందన్నారు. ముగింపు సభకు సీపీఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కారత్ హాజరవుతున్నారన్నారు. బీజేపీ 8 ఏండ్ల పాలనలో దేశానికి, దేశ భవిష్యత్‌పై జరుగుతున్న దుర్మార్గాలను ఎండగట్టడానికి, కేంద్ర ప్రభుత్వ విధానాలు, మతోన్మాదం ఎంత ప్రమాదమో తెలియజెప్పాలనే ఉద్దేశ్య ంతో ఈ యాత్ర జరుగుతున్నదన్నారు. బీజేపీ, దానివెనుక ఉన్న ఆర్ఎస్ఎస్ ప్రమాదకరమైన సిద్ధాంతాలు, ప్రజల మధ్య పెడుతున్న మత చిచ్చు రాజేస్తుందని అన్నారు. బిజెపి ఫెడరల్ వ్యవస్థను ధ్వంసం చేస్తున్నదని విమర్శించారు. దాన్ని కాపాడుకోవడమే తక్షణ కర్తవ్యమన్నారు. అప్పుడే దేశ సమైక్యతను కాపాడుకోగలమన్నారు. సీపీఐ(ఎం) నారాయ ణఖేడ్ ఏరియా కమిటీ కార్యదర్శి చిరంజీవి ఏరియా కమిటీ సభ్యులు నర్సింలు, ప్రవీణ్,అంజా గౌడ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామనిబొల్లారం మున్సిపల్ చైర్మెన్ కొలన్ రోజా బాల్ రెడ్డి అన్నారు. సోమవారం బొల్లారం మున్సిపాల్టీ పరిధిలో గల 9వ వార్డు కేబీఆర్ కాలనీ, 8వ వార్డ్ వైయస్సార్ కాలనీల్లో పలుశాఖల అధికారులతో కలిసి పర్యటించారు. అక్కడ నెలకొన్న సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకొని.. త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకుసూచించారు. ఈకార్యక్రమంలో కమిషనర్ రాజేందర్ కుమార్, కౌన్సిలర్ వి.బీరప్ప యాదవ్, ఏఈ శ్రీకాంత్, ఎన్విరాల్మెంట్ ఇంజనీర్ సాయి కిరణ్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రశాంత్,మెప్మా పర్సన్ సబితా, కాలనీ వాసులు జనార్ధన్, మహిళలు, మున్సిపాల్టీ సిబంది పాల్గొన్నారు.



చేపలు పట్టేందుకు వెళ్లి నీటమునిగి వ్యక్తి మృతి



నవతెలంగాణ-వట్‌పల్లి

చేపలు పట్టేందుకు వెళ్లిన వ్యక్తి మంజీరానది బ్యాక్ వాటర్ నీటిలో మునిగి మృతి చెందిన ఘటన వట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దరఖాస్తుపల్లి గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం జరిగింది. పోలీసులు, ప్రత్యక్ష సాక్ష్యులు తెలిపిన వివరాల ప్రకారం.. దరఖాస్తుపల్లి గ్రామానికి చెందిన డోవురి సమ్మయ్య(38), మంగలి లసమయ్య, గొల్ల పీరయ్య అనే ముగ్గురు ఆదివారం మధ్యాహ్నం మద్యం సేవించిన అనంతరం.. గ్రామ శివారులోని సింగూరు ప్రాజెక్టు మంజీరా నది పరివాహక ప్రాంతంలోని బ్యాక్ వాటర్‌లో చేపలు పట్టడానికి వెళ్లారు. మద్యం మత్తులో ఉన్న సమ్మయ్య జేసీబీ గుంతల్లో నీటమునిగాడు. అతనికి ఈత రాకపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమ్మయ్య నీటమునగడం గమనించిన మిగతా ఇద్దరు గ్రామానికి వెళ్లి జరిగన విషయం తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు, ఒక్క కుమారుడు ఉన్నారు. సోమవారం ఉదయం పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకొని పోలీసులు జమ్మేదార్ సుందర్ రాజ్, కానిస్టేబుల్ నరసింహులు, పుల్కల్ మండలం సింగూరు ప్రాజెక్టు నుంచి గజ ఈతగల్లను తెప్పించి మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ మేరకు మృతుని భార్య అనిత ఫిర్యాదు మేరకు ఎస్సై అంబర్యా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నవతెలంగాణ

మెదక్

మంగళవారం 21 మార్చి 2023



ఐడీఏ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-సంగారెడ్డి



ఎమ్ఎన్ఆర్ సౌజన్యంతో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓరల్ హెల్త్ డే సందర్భంగా సంగారెడ్డిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఐబి నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది. ఐడిఎ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సంతోష్‌రెడ్డి, కోశాధికారి డాక్టర్ తుకారాం ఓరల్ హెల్త్‌డే ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యఅతిథులుగా ఎంఎన్ఆర్ డెంటల్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎస్వి.రవీంద్ర, డాక్టర్ సందీప్ పవార్, డాక్టర్ శిల్ప ముదిరాజ్, డాక్టర్ సంఘమిత్ర పాల్గొని ప్రసంగించారు. నోటి సంరక్షణ ద్వారా దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చన్నారు.

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్‌ముదిరాజ్

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



ప్రజలు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్‌ముదిరాజ్, గ్రామ సర్పంచ్ ప్రభావతిలు సూచించారు. మండలంలోని కోనాయిపల్లి గ్రామంలో సోమవారం ఉపాది హామీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పనులు దొరకక వలసలు పోవడాన్ని నివారించాలనే లక్ష్యంతో ఉన్న గ్రామంలోనే ఉపాదిని కల్పించి ఆదుకోవాలని ఉపాది హామీ పథకం ద్వార పనులను కల్పిస్తున్నట్టు తెలిపారు. గ్రామంలోనే కూలీలు పనులను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం వంద రోజుల పాటు పనులను కల్పించి పనులను కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నవీన్‌తో పాటు గ్రామ వార్డు సభ్యులు, మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాము కాటుకు వ్యక్తి మృతి

నవతెలంగాణ-పాపన్నపేట



వ్యక్తిని పాము కాటు వేయడంతో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన పాపన్నపేటలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్ కుమార్ కథనం మేరకు మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన వడ్ల అశోక్ (32) కుటుంబీకులతో కలిసి పాపన్నపేటలోని ఓ అద్దె ఇంట్లో ఉంటూ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఇంట్లో నిద్రిస్తున్నాడు. ఈ క్రమంలో అర్ధరాత్రి 2.30 గంటల సమయంలో నల్ల చెడుగు పాము కాటు వేసింది. దీంతో వెంటనే తేరుకున్న అశోక్ భార్యకు విషయం తెలుపడంతో స్థానికుల సాయంతో అంబులెన్సులో చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షలు చేసి అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. మృతుడి భార్య గంగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.అశోక్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

రాయరావు చెరువులో యువకుడు గల్లంతు

పోలీసుల ఆధ్వర్యంలో గాలింపు చర్యలు

నవతెలంగాణ-నర్సాపూర్



స్నేహితురాలితో నర్సాపూర్ అర్బన్ పార్క్ చూసేందుకు వచ్చి పక్కనే ఉన్న చెరువు వద్ద కూర్చొని మాట్లాడుకుంటూ ప్రమాదవశత్తు యువకుడు చెరువులో పడి గలంతైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన ఎస్సై శివకుమార్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాదులోని కూకట్ పల్లికి చెందిన యువకుడు భార్గవ్ (22) బోరబండకు చెందిన స్నేహితురాలైన యువతితో కలిసి నర్సాపూర్ అర్బన్ పార్కును చూసేందుకు వచ్చారు. పార్కును తిలకించిన అనంతరం అర్బన్ పార్క్‌లో కొత్తగా నిర్మిస్తున్న కాటేజీలా పక్కనే ఉన్న చెరువు వద్ద భార్గవ్ స్నేహితురాలితో మాట్లాడుతూ భార్గవ్ నీటిలో దిగాడు. నీటి లోతు తెలవక నీట మునిగాడు. ఈ విషయం గమనించిన స్నేహితురాలైన యువతి అరుపులు వేయడంతో పక్కనే ఉన్న కాటేజీలో పనిచేస్తున్న వారు వచ్చి కాపాడాలని ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఈ విషయం పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై శివకుమార్, తహసీల్దార్ ఆంజనేయులు సంఘటన స్థలానికి చేరుకుని, ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టినా ఆచూకీ లభించలేదు. రాత్రి సమయం అయినందున మంగళవారం ఉదయం గజ ఈత గాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

కరెంట్ షాక్‌తో లెన్‌మెన్ రవికి గాయాలు

నవతెలంగాణ-నిజాంపేట్



నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో గ్రామ లైన్‌మెన్ రవి నస్కల్ సబ్ స్టేషన్‌లో ఉన్న ఆపరేటర్‌కు ఫోన్ చేసి నందగోకులం వెళ్లే కరెంటు లైన్‌ను ఎల్‌సి ఇవ్వాలని చెప్పారు. ఎల్‌సి తీసుకున్న తర్వాత కరెంటు పని చేస్తుండగా నస్కల్ ఫీడర్ లైన్‌కు చేతులు తగలగా విద్యుత్‌షాక్ తగిలి అక్కడికక్కడే పడిపోయాడు. వెంటనే అతన్ని అంబులెన్స్ ద్వారా రామాయంపేటలోని సంజీవిని హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ అత్యవసర చికిత్స చేసి మెరుగైన వైద్యం కొరకు హైదరాబాదులోని యశోద ఆసుపత్రికి తరలించామని జేఎల్ఎం తిరుపతి తెలిపారు

పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

నవతెలంగాణ-కౌడిపల్లి



మండల పరిధిలోని తిమ్మాపూర్, రాజిపేట్, ధర్మసాగర్ గ్రామాలలో సోమవారం వ్యవసాయ అధికారి స్వప్న వ్యవసాయ పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి స్వప్న మాట్లాడుతూ ఈకేవైసీ చేసుకోని రైతులు తప్పనిసరిగా చేసుకోవాలని, గత రెండు రోజులుగా కురిసిన వర్షాల కారణంగా వరి.మొక్కజొన్న పంటలపై తెగుళ్ల వస్తే వెంటనే వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని వ్యవసాయ అధికారి స్వప్న తెలిపారు. వ్యవసాయ అధికారి వెంట విస్తరణ అధికారులు దివ్య, రాజశేఖర్ గౌడ్ రైతులు ఉన్నారు

కాండంతో తొలిచే పురుగులను నివారించండి

నవతెలంగాణ-టేక్మాల్



వరిలో కాండం తొలిచే పురుగులను నివారించడం కోసం రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని శంకరంపేట ఏడీఏ రాంప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని బొడమట్పల్లి గ్రామంలో శంకరంపేట్ (అ) ఎడీఎ రాంప్రసాద్ వరి క్షేత్రాలను పరిశీలించారు. ప్రస్తుతం మొగి పురుగు పంటపై ఎక్కువగా ఆశిస్తుందని, నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. అదేవిదంగా ప్రస్తుతం వాతావరణం మార్పు వలన కురుస్తున్న వర్షాలకు అనుగుణంగా నీటి తడులు ఇవ్వాలన్నారు. సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు.

నెలలోగా పనులు పూర్తి చేయాలి

గడ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయితీ భవన నిర్మాణాన్ని వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా పనులను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని గడ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి పీటిలో నూతన గ్రామపంచాయితీ భవనం మంజూరు కాగా దానిని త్వరగా నిర్మాణ పనులను పూర్తి చేశారు. సోమవారం గడ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి పరిశీలించి పనులు నాణ్యతతో జరుగుతున్నాయని తెలిపారు. నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ డిప్యూటీ ఈఈ నర్సింలు, కార్యదర్శి నవీన్‌తో పాటు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

మిషన్ అంత్యోదయ సభలో సర్పంచ్‌లు

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



గ్రామంలో తడిపొడి చెత్తను వేరుచేసి ఇవ్వడంతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండంలో ప్రజలు పూర్తి సహకారం అందించాలని మనోహరాబాద్ సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, కోనాయిపల్లి పీటి గ్రామ సర్పంచ్ ప్రభావతిలు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ప్రతి గ్రామ పంచాయితీలలో కేంద్ర ప్రభుత్వ పథకమైన మిషన్ అంత్యోదయ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పలు శాఖల నివేదికలను చదివి వినిపించి తీర్మాణాలను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పరిధిలోని అన్ని శాఖలు ప్రజలకు మంచి సేవలను అందించాలని సూచించారు. గ్రామంలో ప్రజలంతా పరిశుభ్రతను పాటించాలని, తడిపొడి చెత్తను వేరుచేసి చెత్త సేకరణ సిబ్బందికి అందించి పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనాయిపల్లి పీటి గ్రామంలో జరిగిన గ్రామ సభలో రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్‌ముదిరాజ్‌తో పాటు అన్ని శాఖలు అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనపై ఉద్యమిద్దాం

- ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలి
- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం

నవతెలంగాణ-రామాయంపేట



బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం పిలుపునిచ్చారు. సోమవారం ఆయన రామాయంపేటకు వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వంలో నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ వంటి అన్ని రకాల వస్తువులపై ధరలు పెంచడం వల్ల సామాన్యులపై తీవ్రమైన భారం పడుతుందన్నారు. మత రాజకీయాలు చేస్తూ లౌకికవాదానికి తూట్లు పొడుస్తుందని ఆయన దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రజా జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు బస్సులతో ప్రజా జనచైతన్య యాత్ర కొనసాగుతుందన్నారు. ఈ నెల 24న నిజామాబాద్‌లో ప్రారంభమై 25వ తేదిన రామాయంపేటకు చేరుకుంటుందన్నారు. ప్రజాస్వామిక శక్తులు, ప్రజాప్రతినిధులు, సామాజిక శక్తులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బాలమణి ఉన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేసిన జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ మనోహరాబాద్



పదవ తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతున్న తరుణంలో విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా సరైన ప్రణాళికతో చదువుకోవాలని జీఎమ్ఆర్ హైవేస్ ప్రాజెక్టు మేనేజర్ వెంకటరమణ సూచించారు. సోమవారం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో గల మహాత్మా జ్యోతి బాపులే నర్సాపూర్, తూప్రాన్ బాలికల పాఠశాల పదవ తరగతి విద్యార్థినిలకు జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి జీఎంఆర్ పోచంపల్లి ఎక్స్ప్రెస్ వేస్ లిమిటెడ్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ, మేనేజర్ ప్రవీణ్ కుమార్, హెచ్ ఆర్ సతీష్ కుమార్ పట్నాయక్, ఫౌండేషన్ ప్రోగ్రామ్ ఎక్జిక్యూటివ్ శ్రీనివాస్ అతిధులుగా విచ్చేసి విద్యార్థినిలకు పరీక్షా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా జి.యం.ఆర్ హైవేస్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా సరియైన ప్రణాళికతో పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి 10వ తరగతి తొలి మెట్టు కాబట్టి విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలన్నారు. ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థినిలు 10వ తరగతి పరీక్షలలో 10 జిపిఏ సాధించడానికి కష్టపడి చదవాలని, మానసికంగా ఆందోళనలకు గురి కాకుండా పరీక్షలు బాగా రాయడానికి సంసిద్ధులు కావాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అర్శియా తరన్నుం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల కోసం సహకరిస్తున్న జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జి.యం.ఆర్ పోచంపల్లి ఎక్స్‌ప్రెస్ వేస్ లిమిటెడ్ ప్రతినిదులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమంగా నిర్మి స్తున్న చర్చిని నిలిపివేయాలి

తహశీల్దార్, ఎంపీడీఓలకు వినతి పత్రం అందించిన గ్రామస్తులు



నవతెలంగాణ-చిలిపిచేడ్ : జగ్గంపేట గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్న చర్చి నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని సోమవారం తహశీల్దార్ ముషార్రిక్, ఎంపీడీఓ శశిప్రభలకు జగ్గంపేట గ్రామస్తులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా చర్చి నిర్మాణాన్ని చేపడుతున్నారన్నారు. గ్రామంలో ఒక్క క్రిస్టియన్ కుటుంబం కూడా లేదని, అలాంటప్పుడు చర్చి నిర్మించాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయంపై గ్రామసభలో విన్నవించామని, గ్రామస్తులు అభ్యంతరం తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్యామ్, డిప్యూటీ తహసీల్దార్ ఆదర్శ్ కుమార్, గ్రామస్తులు మధు, మల్లేశం, భాస్కర్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

- అందరికీ ఉపాధి కల్పించాలి,
- 4 లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి
- ఉపాధి హామీకి సరిపడా నిధులు ఇవ్వాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజ్

నవతెలంగాణ-హవేలి ఘనపూర్



కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధాలను వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని కార్మిక కర్షక జాతర జిల్లా బృంద సభ్యులు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.మల్లేశంలు అన్నారు. చలో ఢిల్లీ ప్రచార జాతా అన్ని మండలాలు తిరుగుతూ హవేలీ ఘనపూర్ మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు కనీస వేతనాలు పెంచడం లేదన్నారు. రోజు రోజుకు నిత్యావసరాల ధరలు పెరుగుతున్నాయన్నారు. గ్యాసు ధర,పెట్రోల్ ధరలు పెరుగుతున్నాయని, వాటి భారం పేద ప్రజలపై పడుతుందన్నారు. ఉపాధి హామీ పథకానికి సరిపడా నిధులు కేటాయించాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని,పేదలందరికీ ఇళ్ల, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, అందరికీ పని భద్రత కల్పించాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి కే. నర్సమ్మ, నాయకులు మల్లేశం, దేవయ్య, లచ్చా గౌడ్ ,గీత, యాదయ్య, మల్లేశం లక్ష్మణ్, నర్సింలు రైతులు ,కార్మికులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని కార్మిక కర్షక జాతా జిల్లా బృంద సభ్యులు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎండి సర్దార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.మల్లేశంలు కోరారు. చలో ఢిల్లీ ప్రచార జాతాను సోమవారం పెద్దశంకరంపేట మండలంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని అన్ని మండలాలు కర్షక జాత బృందం పర్యటిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు కనీస వేతనాలు పెంచడం లేదన్నారు. రోజు రోజుకు నిత్యావసరాల ధరలు పెరుగుతున్నాయన్నారు. గ్యాసు ధర,పెట్రోల్ ధరలు పెరుగుతున్నాయని వాటి భారం పేద ప్రజలపై భారం పడుతుందన్నారు. ఉపాధి హామీ పథకానికి సరిపడా నిధులు కేటాయించాలని, కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు చెల్లించాలని, పేదలందరికీ ఇళ్ల,ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని అందరికీ పని భద్రత కల్పించాలని ఉపాధి అవకాశాలు కల్పించాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పెద్ద శంకరంపేట్ మండల నాయకులు పి రాములు సంగయ్య గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-టేక్మాల్

కార్మిక వ్యతిరేక చట్టాలను తిప్పి కొట్టాలని, ఏప్రిల్ 5వ తేదీన నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బసవరాజు కోరారు. సోమవారం బస్టాండ్ ఆవరణంలో జీప్ జాతను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ ఉపాధి కల్పించాని కోరారు. 4 లేబర్ కోడ్ చట్టాలను సవరించాలని, ఉపాధి హామీకి సరిపడ నిధులు ఇవ్వాలని డిమాండ్లతో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. గ్యాస్ పెట్రోల్ ధరల నియంత్రణ లేకుండా పోయిందన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అందరికీ పని భద్రత కల్పించాలన్నారు. ఇళ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్‌లను అర్హత గల వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను వెనక్కి తీసుకోకుంటే, ఏప్రిల్ 5న జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నాగరాజు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉన్నారు.

వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం

- చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు
- గ్రామాల్లో బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి





నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం వాడవేడిగా జరిగింది. ఈ సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ముందుగా ఆయా శాఖలకు చెందిన అధికారులు వారి శాఖల ద్వారా గ్రామాలకు అందిస్తున్న సేవలను వివరించారు. దీంతో ప్రజా ప్రతినిధులు కలుగజేసుకుని అభ్యంతరాలను వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ శాఖ ఎఈ స్వామి దాస్ మాట్లాడుతుండగా సర్పంచులు జితేందర్ రెడ్డి, వెంకటలక్ష్మి, శ్రీరాములు, శివకుమార్, శ్రీశైలం, శివకుమార్ తదితరులు కలుగజేసుకొని .ప్రభుత్వం ఆదేశించిన క్రీడా ప్రాంగణాలు, పల్లే ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ ఇప్పటివరకు బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక సతమతపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎక్సైజ్ శాఖ ఎస్సై అరుణ మాట్లాడుతుండగా సర్పంచులు విజయ భాస్కర్ రాజు, శివకుమార్, గాలి శ్రీరాములు, వెంకటలక్ష్మి, జితేందర్ రెడ్డిలు కలగజేసుకొని గ్రామాలలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నా ఎక్సైజ్ అధికారుల జాడలేదన్నారు. ఎక్సైజ్ అధికారులు అంటేనే గ్రామాలలో ఎవరికి తెలియని పరిస్థితి ఉందన్నారు. గ్రామాలలో మద్యం సేవించడంతో గొడవలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి గ్రామాల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్టు షాపులను అరికట్టాలని సర్వసభ్య సమావేశంలో కోరారు. తహసీల్దార్ ఆంజనేయులు మాట్లాడుతున్న సమయంలో పెద్ద చింతకుంట సర్పంచ్ శివకుమార్ కలుగజేసుకొని గ్రామంలో కొందరు ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనపరచుకోవాలని సర్పంచ్ శివకుమార్, తహసీల్దార్ ఆంజనేయులు వినతిపత్రం అందజేశారు. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పీ సీఈవో శైలేష్ కుమార్ మాట్లాడుతు అధికారులతో చర్చించి పెండింగులో ఉన్న బిల్లులు వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. గ్రామాలలో బెల్ట్ షాపులను ఎక్సైజ్ అధికారులు సందర్శించి అరికట్టాలని ఎక్సైజ్ ఎస్సై అరుణను ఆదేశించారు. అంతేకాక నర్సాపూర్ నుంచి మెదక్ వెళ్లే ప్రధాన రహదారి పక్కల నాటిన మొక్కలు ఎండిపోయాయని, వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అనంతరం ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు మాట్లాడుతూ నర్సాపూర్ మండల అభివృద్ధికి అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా పని చేయాలన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, ఎంపీడీవో మార్టిన్ లూథర్, తహసీల్దార్ ఆంజనేయులు, ఎఫ్ఆర్వో అంబర్ సింగ్, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

68 ఎకరాల పంట నష్టం

నవతెలంగాణ-నిజాంపేట



నిజాంపేట్ మండలంలో నందిగామ, నిజాంపేట్, నార్లాపూర్, వెంకటపూర్, బచ్చురాజపల్లి, కల్వకుంట, నస్కల్ గ్రామాల్లో ఏఈవోలు అకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను పరిశీలించారని మండల వ్యవసాయ అధికారి సతీష్ తెలిపారు. మొక్కజొన్న పంట 46 ఎకరాలు, పొద్దుతిరుగుడు పంట 22 ఎకరాలలో నష్టం జరిగిందని అంచనా వేయడం జరిగిందన్నారు. ఈ నివేదికను పై అధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు.

జనార్దన్ రెడ్డిని విధుల నుంచి సస్పెండ్ చేయాలి



నవతెలంగాణ-మెదక్ టౌన్

టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రాల లీకేజీని నిరసిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మెదక్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి భాను ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులంతా నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న సందర్భంలో టీఎస్పీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించిందన్నారు. తర్వాత వాటికి సంబంధించిన ఎగ్జామ్స్ రాయడానికి నిరుద్యోగులంతా సిద్ధమవుతున్న సందర్భంలో నిరుద్యోగులందరి ఆశలను నీరుగార్చిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నియమించిన టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డి రాజకీయ పార్టీ నాయకుల అండదండలతో డబ్బు కొరకు ఈ పోస్టులకు సంబంధించి కాంపిటీటివ్ ఎగ్జామ్ పేపర్‌ని లీక్ చేసినట్టు స్పష్టంగా అర్థమవుతుందన్నారు. పకడ్బందీగా పరీక్షలను నిర్వహిస్తామని చెప్పి, ఈ రకంగా పేపర్‌కు సంబంధించిన వెబ్సైట్ సేఫ్టీగా ఉంచకుండా తన పర్సనల్ అధికారైన ప్రవీణ్ ద్వారా పేపర్‌ని లీక్ చేశాడన్నారు. ఎగ్జామ్ పేపర్‌ని లీక్ చేయడం అనేది తీవ్రమైన అనుమానాలకు దారితీస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డిని విధుల నుంచి సస్పెండ్ చేయాలని, అతని అనుచరులను కూడా విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే నిందితులపైన కటిన చర్యలు తీసుకోవాలని, పేపర్ లీకేజ్ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు రాజు, గోవర్దన్, కాజల్, రాజేష్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సమాఖ్య సమావేశాన్ని మండల సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018-19, 2019-20 రెండు ఆర్థిక సంవత్సరాలకుగాను 520 మహిళా సంఘాలకు ఒక కోటి 93 లక్షల 58,వేల రూపాయల వడ్డీ రాయితీ చెక్కులను మండల సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి చేతుల మీదుగా మహిళా సభ్యులకు అందజేశారు. వడ్డీ తిరిగి మహిళా సంఘాలకు చెల్లించినందుకు సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక మహిళలకు పెద్దపీట వేస్తుందని మహిళా సంఘాలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణం అందించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన అందరికీ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో రాజేందర్, గ్రామ సర్పంచ్ అనూష, ఎంపీటీసీ లహరి రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ఎండీ.గౌస్, ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ మురళీకృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ భాస్కర్,ఏపీఎం వెంకటస్వామి, సీసీలు స్వరూప,లక్ష్మి, అకౌంటెంట్ కంప్యూటర్ ఆపరేటర్ స్వామీ, సమాఖ్య కార్యదర్శి స్వప్న, ఉపాధ్యక్షురాలు సంతోష జ్యోతి, కోశాధికారి రేవతి, నిజాంపేట వివోలు సౌందర్య , భాగ్య , అన్ని గ్రామ సంఘాల అసిస్టెంట్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

నవతెలంగాణ-నర్సాపూర్



మా నౌకర్లు, మాగ్గావాలి అని డిమాండ్ చేస్తూ నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ క్యాబినెట్ నుంచి సీఎం కేసీఆర్‌ను బర్త రఫ్ చేయాలని, పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. టీఎస్‌పిఎస్‌సి పరీక్షలు రాసిన నిరుద్యోగులకు లక్ష రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నీటి వృధాను అరికట్టాలి

జీఎంఆర్ పోచంపల్లి ఎక్స్ప్రెస్ వేస్ లిమిటెడ్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



పాఠశాలల్లో కొరతగా ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ నీటి వృధాను అరికట్టి పొదుపుగా వాడుకోవాలని జీఎంఆర్ పోచంపల్లి ఎక్స్ప్రెస్ వేస్ లిమిటెడ్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ సూచించారు. సోమవారం జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కొరతగా వున్న నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ పిల్లలు నీటిని పొదుపుగా వాడాలని సూచించారు. పిల్లలకు పరిశుభ్రతను ప్రోత్సహించడానికి హ్యాండ్ వాష్ యూనిట్లను నిర్మించడం జరిగిందన్నారు. అదేవిధంగా పాఠశాలలో విద్యుత్ కనెక్షన్లను పునరుద్ధరించడం, పాఠశాల స్లాబ్ రిపేర్, నూతన ఫ్యాన్లు, ట్యూబ్ లైట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పనులను జీఎంఆర్ పోచంపల్లి ఎక్స్ప్రెస్ వేస్ లిమిటెడ్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ, మేనేజర్ ప్రవీణ్ కుమార్, హెచ్ ఆర్ సతీష్ కుమార్ పట్నాయక్, ఫౌండేషన్ ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్‌లు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్య రాణి, కౌన్సిలర్ భగవాన్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మెన్, పిల్లల తల్లిదండ్రులు జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారు కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలకు అందిస్తున్న సేవలను గుర్తు చేసుకుంటూ అభినందించారు

PUBLIC NOTICE

It is hereby inform to the general public that my client Smt. Ayesha Siddiqua W/o. Md Riyazuddin, Aged about 42 years Occ: Household, R/o H.No: 8-23, Digwal Village, Koheer Mandal Sangareddy District, 5022321, Telangana State, is the orginal owner and possessor of House No: 5-19/2 (Gp No: 8/23) Admeasuring 189 sq.yrds situated at Digwal village and GP and the same was acqired by gift (HIBA) through her husband Md. Riyazuddin under Ragd Gift Deed document No: 5373/2010, dt: 19/08/2010 registerd at SRO, Zaheerabad and since the date regd gift deed my client is having exclusive possession and absolute rights over the said property

That the original regd gift deed doc no: 5373/2010, dt: 19/08/2010 has been misplaced on 17/01/2023 while travellong and could traced out and it is beyond recovey.

That in view of missing of the original document, if any person found it may be return to my address shown above or to my client otherwise, my client will suffer great irraparable loss and the founder will be suitable rewarded

A. ANJI REDDY
Advocate
Sangareddy, Cell: 9440861817

PUBLIC NOTICE

The General public are hereby informed that **Sri. Basvaraju Siddulu S/o. Nagaiah** aged about 34 years, Occ: Agricultural, R/o. H. No: 5-91, Ambethkar Nagar, Chityala village, Cherial Mandal, Siddipet District, approached my client M/s Shriram Finance Ltd, Himayathnagar, Direct Channel Branch, Hyderabad to obtain Loan by way of creating mortgage the below mentioned property by way of deposit of original title deed No: 788/2023, dated 14.2.2023, regd, by S.R.O., Cherial in his favour with my client towards secure the loan amount. If any person's or financial institutions have any objection, claim or interest or Right in the below mentioned property may approach the undersigned within seven days from the date of this publication, otherwise my client will proceed with the transaction

SCHEDULE OF THE PROPERTY

All that the house No: 3-24A5, admeasuring 121 sq. yards situated at Chityala village and G.P Chenal Mandal Siddipet District and bounded by :
North : open place of Erumall Anjaiah
South : part of H. No. 3-24A5 of Baswarau Nagaiah
East : 12 wide road
West : House of Cheviti Swamy

N.V.RAMANA MURTHY B.COM LL.B.
ADVOCATE
1-2-215/15/2, DOMALGUDA,
HYDERABAD. PHONE: 9440142424



స్టడీ సర్కిల్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ సిద్దిపేట

తెలంగాణ రాష్ట్రంలోని 12 జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ తరపున నడుస్తున్న స్టడీ సర్కిల్ ఔట్సోర్సింగ్ సిబ్బంది అందరి సమన్వయంతో కలిసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ సంక్షేమ సంఘ అ్యక్షుడిగా చల్ల శ్రీనివాస్ రెడ్డి (సిద్దిపేట), ఉపాధ్యక్షులుగా వసంత వాణి (హైదరాబాద్)లు ఎన్నికయ్యారు. అదే విధంగా గౌరవ సలహాదరు గా టీ. కృష్ణ రావు(హైదరాబాద్), జనరల్ సెక్రటీగా మహేష్ (మహబూబ్ నగర్) కోశాధికారిగా రమేష్ (వరంగల్)లు ఎన్నిక కాగా, ఇరువురు జాయింట్ సెక్రెటరీగా, 12 మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ అలోక్ కుమార్‌ను నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.

తడిపొడి చెత్తను వేరు చేయాలి

- సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత



నవతెలంగాణ-మర్కుక్: ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని, తడి, పోడి చెత్తను వేరు చేయాలని సిద్దిపేట పోలీసు కమిషనర్ శ్వేత అన్నారు. సోమవారం మర్కుక్ పోలీసు క్వార్టర్స్‌లో పనిచేస్తున్న వర్కర్లలకు తడి, పోడి చెత్త వేరు చేసి, ఎరువుల తయారీ విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు, కవర్లను వాడోద్దన్నారు. తడి పోడి చెత్త ను వేరు చేసి,తడి చెత్తతో వర్మీకంపోస్ట్ ఎరువును తయారు మొక్కలకు వినియోగించాలన్నారు. టీ కూడా స్టీల్ గ్లాసులనే వాడలన్నారు.రుతు చక్రం సమయంలో మహిళలు ప్లాస్టిక్ ప్యాడ్లకు బదులుగా క్లాత్ ప్యాడ్లను వినియోగించాలని తద్వారా ఆరోగ్యం భద్రంగా ఉంటుందని తెలిపారు. మెనుస్ట్రువల్ కప్పుల వాడకంతో మహిళలు ఆరోగ్య వంతంగా ఉంటారని తెలిపారు. క్వార్టర్స్‌లో పనిచేసే మహిళలకు మెనుస్ట్రువల్ కప్పులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసీపీ రమేశ్, సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ హరిశ్, సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు, పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కర్రోల్ల నవీన్



నవతెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 4,5,6 తేదీలలో నిర్వహించే భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశాలకు విద్యావేత్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కర్రోల్ల నవీన్ కోరారు. పట్టణంలోని మల్టీపర్పస్ హైస్కూల్లో విద్యార్థులతో కలిసి సోమవారం సమావేశాలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 200 మంది రాష్ట్ర కమిటి సభ్యులు సమావేశాలకు హాజరవుతారనీ, ఈ సమావేశాల జయప్రదానికి సహాయ సహకారాలు అందించాలని విద్యార్థులను, విద్యాసంస్థలను, విద్యావేత్తలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, విజయ్, హరీష్, రంజిత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-జగదేవపూర్

సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 4,5,6 తేదీలలో నిర్వహించే భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశాలని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్ కోరారు. జగదేపూర్ మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాల కరపత్రం సోమవారం విడుదల చేశారు. అనంతరం శేఖర్ మాట్లాడుతూ ఈ సమావేశాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర కమిటీ బాద్యులు హాజరవుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ, విద్యను ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అనేక విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. సిద్దిపేట పట్టణంలో జరిగే ఈ రాష్ట్ర కమిటీ సమావేశాలు జయప్రదానికై మేధావులు, విద్యావంతులు విద్యాసంస్థలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు శివ, వంశీ, అర్జున్, విష్ణు, అభిరామ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ లావాదేవీలపై విచారణ జరిపించాలి

- సీపీఐ (ఎం) పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి



ఐకెపి ఎపిఎం నిర్లక్ష్యంతోనే శ్రీనిధి రుణాలు పెండింగ్‌లో పడ్డాయని, ఐకేపీలో జరుగుతున్న లావాదేవీలపై విచారణ జరిపి ఎపిఎంపై చర్యలు తీసుకోవాలని సీపీఐ (ఎం) పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి ఎపిఎం నిర్లక్ష్యంతోనే మండలంలో రూ.35 లక్షల రుణాలు పెండింగ్‌లో పడ్డాయని తెలిపారు. మహిళా సంఘాల సభ్యుల పేర్ల మీద రికార్డులు రాసి శ్రీనిధి రుణాలు ఐకెపిలో పనిచేస్తున్న సిబ్బంది కాజేశారని ఆరోపించారు. సంవత్సరాలు గడుస్తున్నా శ్రీనిధి రుణాలు రికవరీ చేయకుండా ఏపిఎం లబ్ది పొంది మహిళా సంఘాలకు అన్యాయం చేస్తున్నారన్నారు. శ్రీనిధి రుణాల పెండింగ్‌తో మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు అందక ఆర్థికంగా నష్టపోతున్నారని చెప్పారు. బ్యాంకు లింకేజీ రుణాలు చెల్లిస్తున్న మహిళా సంఘాల సభ్యులపై వడ్డీల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపిలో అవినీతికి పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఉద్యోగాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మండలంలోని మహిళా సంఘాలతో కలిసి ఐకెపి కార్యాలయం ముందు సీపీఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అత్తిని శారద, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్, మండల నాయకులు నీల బిక్షపతి, ఆరుట్ల రవి, కార్యకర్తలు పుట్ట నరేందర్, సార్ల యాదయ్య, శ్రవణాచారి, నూకల శ్రీనివాస్, పాల్గొన్నారు

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

- కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్



నవతెలంగాణ-నంగునూరు

కేంద్ర బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక, రైతు, కూలీల, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు సీఐటీయూ, అఖిలభారత రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మహా ర్యాలీని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ కోరారు. సోమవారం నంగునూరు మండల కేంద్రంలో సీఐటీయూ నాయకులు సత్యనారాయణ అధ్యక్షతన మండల సదస్సు జరిగింది. ఈ సందర్భంగా చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ నేడు కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలపై విపరీతమైన బారాలు మోపుతూ, నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా బడా కార్పొరేట్‌లకు కట్టబెడుతూ, ప్రజల సంక్షేమాన్ని మరిచి బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. మతోన్మాద అనుకూల విధానాలను రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విధానాలు ఇలానే కొనసాగితే మన దేశంలో కార్మికుల, రైతుల, ప్రజల మనుగడ సాగదని కార్మికుల రైతుల ప్రజల హక్కుల పరిరక్షణ కోసం దేశంలో లౌకిక, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మహా ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా చైతన్యం కోసం గ్రామ, గ్రామాన పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్ రాజు, యాదయ్య శ్రీనివాస్, చంద్రయ్య, రామ చంద్రం, రాజు,తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ వివోఏల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మిరుదొడ్డి



ఐకేపీ వివోఏల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమవుతుందని వివోఎల జిల్లా నాయకురాలు జమున, వెంకటలక్ష్మి, నసిరుద్దీన్‌లు ఆరోపించారు. సోమవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం గ్రామీణ ప్రాంతాల్లో వివోఏ లతో వెట్టిచాకిరి చేయించుకుంటుందన్నారు. కానీ వేతనాలు ఇవ్వడంలో నిర్లక్ష్య వహిస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే కనీస వేతనం రూ.25వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా వంటివి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వివోఏలు లావణ్య లక్ష్మి, శ్యామల పద్మ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ అధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా
- ఏప్రిల్ 27న చలో హైదరాబాద్
- ధర్నాకు కార్మికులు తరలి రావాలి
- కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోర్సును రద్దు చేయాలి
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్









నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి అన్నారు. సోమవారం సిద్దిపేట రూరల్ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎమ్మార్వో శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో సుమారు 5 లక్షల మంది హమాలీలు పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2014 ఎన్నికల ముందు అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి తెలంగాణ వచ్చి తొమ్మిది సంవత్సరాల కావస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అలాగే కేంద్రంలో స్వాతంత్రానికి ముందు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మార్చి నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని ఆరోపించారు. అవి అమలు అయితే కార్మిక హక్కులన్నీ హరించుకు పోతాయని, దీనివల్ల హమాలీలు బానిసలుగా మారి పెట్టుబడి వ్యవస్థకు లాభం చేకూర్చే విధంగా మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారన్నారు. 50 సంవత్సరాలు వయసు పైబడిన హామీలకు నేలకు రూ.6000 పెన్షన్ ఇవ్వాలని, అలాగే పిఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనం, గుర్తింపు కార్డులు , రెండు జతల యూనిఫామ్, ఇన్సూరెన్స్, బీమా, సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు హమాలీ కార్మికులందరికీ ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇతర రాష్ట్ర సంక్షేమ పథకాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 27న చలో హైదరాబాద్ లేబర్ కమిషన్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని, హమాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం రాష్ట్ర కోశాధికారి మామిడాల కనకయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లారెడ్డి, పులి వర్ష రాములు, సభ్యులు మచ్చేందర్, భూపతిరెడ్డి, కనకయ్య, సత్తయ్య, బీరయ్య ,మల్లేశం, రాజిరెడ్డి, పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

హమాలీ కార్మికులకు వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం హమాలీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నంగునూరు మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పరి రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ హమాలీ కార్మికులు రైతులు పండించిన ధాన్యాన్ని, అనేక రకాల సామాగ్రిని లోడు చేసి, ఎగుమతులు, దిగుమతులు చేస్తున్న సమయంలో అనేక ప్రమాదాలకు గురవుతున్నా వారికి ఎలాంటి ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం లేదన్నారు. కార్మికులు అంగవైకల్యానికి గురవుతున్నారని, కొంతమంది మరణిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. దీంతో హమాలీ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం హమాలీ కార్మికుల రక్షణ కోసం వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి భవన నిర్మాణ కార్మికులకు ఇస్తున్నట్టుగానే అన్ని రకాల బెనిఫిట్స్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. 55 సంవత్సరాలు నిండిన హమాలీ కార్మికుడికి రూ.6000 పెన్షన్ ప్రతినెల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని వారికి ఇల్లు, ఇంటి స్థలాన్ని, సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో హమాలీ కార్మికులను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, బాలరాజ్, యాదయ్య శ్రీనివాస్, రాజు, చంద్రం, సత్యం, రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ ఎస్.కె ఆరిఫాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ గ్రామాల్లోని ఐకెపి సెంటర్లలో వివిధ రకాల హమాలీ కార్మికులు పనిచేస్తున్నారని, వీరు చేస్తున్న పని ప్రభుత్వానికి, సమాజానికి అనేక రకాలుగా ఉపయోగపడుతుందన్నారు. బరువులు మోయడం, ఎత్తడం వల్ల శరీరం బండ బారిపోయి అనేక రోగాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 55 సంవత్సరాలు పై బడిన హమాలీలకు ప్రతినెల రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, కనీస వేతనం, గుర్తింపు కార్డులు, రెండు జతల యూనిఫాం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. అదే విధంగా హమాలీ కార్మికులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల, పట్టణ కన్వీనర్లు రేపాక కుమార్, రాళ్ల బండి భాస్కర్, నాయకులు పంజాల రమేష్, లింగం, పరుశరాములు, కృష్ణారెడ్డి, రాజు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని సీఐటీయూ అధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడారు.హమాలీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ దుర్భర జీవితాలను వెల్లదిస్తున్నారన్నారు. ప్రభుత్వం కార్మికులను విస్మరించిందన్నారు. కార్మికులకు రూ. 26 వేలు కనీస వేతనమందిచేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. హామాలిలీకార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 27న హైదరాబాద్‌లోని కార్మిక కార్యాలయం వద్ద తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- జెడ్పీ సమావేశంలో జెడ్పీటీసీల డిమాండ్
- సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల సహకారంతో జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి
- జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ





నవతెలంగాణ-సిద్దిపేట

అకాల వర్షాలతో, వడగండ్ల వానలతో జిల్లాలోని అనేక మండలాలలో కూరగాయలు, వరి, మొక్కజొన్న , పత్తి పంటలకు నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు జెడ్పీటీసీలు జడ్పీ సమావేశంలో అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు. జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ అధ్యక్షతన సోమవారం రెడ్డి సంక్షేమ భవన్‌లో జెడ్పీ సమావేశం జరిగింది. ముందుగా అకాల మరణం పొందిన చేర్యాల జెడ్పీటీసీ శెట్టి మల్లేశం చిత్ర పటానికి నివాళులర్పించి, 2 నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ గిరికొండ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు వడగండ్ల వాన కురిసిన అన్ని ప్రాంతాలలో వరి పంటను మొత్తము నష్టపోయిన పంటగా లెక్క కట్టాలని, పొట్టదశ పంటపై రాళ్లవాన పడితే అది వడ్లను ఇవ్వదని, దానిని కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. అధిక సాంద్రత పత్తి పంట విధానంలో రైతులకు నష్టం జరిగిందని, వారి అకౌంట్లో రూ. 4వేలు ఇస్తామన్న ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వలేదని, అధికారులు వెంటనే వారికి డబ్బు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జగదేవ్‌పూర్, కోహెడ జెడ్పీటీసీలు మాట్లాడుతూ తమ మండలాలలో తీవ్రంగా నష్టం జరిగిందని రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి విధానంపై ప్రభుత్వానికి నివేదికలు పంపామని, ఇంకా అక్కడి నుంచి డబ్బులు రాలేదన్నారు. మోగి పురుగుపై శాస్త్రవేత్తలు వచ్చి పంటలను పరిశీలించారని తెలిపారు. సెరికల్చర్ పైన రైతులకు అవగాహన కల్పించడానికి సమావేశం నిర్వహించాలని మద్దూరు జెడ్పీటీసీ కోరారు. జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ మాట్లాడుతూ రైతు వేదికలలో ప్రతినెల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సమావేశాలకు ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. వర్గల్ జెడ్పిటిసి మాట్లాడుతూ రూ. 2.5 కోట్లతో నిర్మించిన బస్టాండు బస్సులు రాక వెల వెల పోతుందని, తునికి - వర్గల్ కు రోడ్డును వేయించాలని మంత్రి చెప్పినప్పటికీ ఇంకా స్పందనలేదన్నారు.ఎస్ఎస్‌సి పరీక్షల సమయంలో బస్సు సౌకర్యం అన్ని గ్రామాలకు కల్పించాలని మద్దూర్ జెడ్పిటిసి కోరారు. తమకు మంజూరైన గురుకుల పాఠశాల హుస్నాబాద్ కు తరలిందని, వెంటనే బెజ్జంకికి గురుకుల పాఠశాలను తీసుకురావాలని, విద్యాశాఖ అధికారులు తమ సమస్యలు పరిష్కరించాలని బెజ్జంకి జెడ్పిటిసి కోరారు. కొమురవెల్లి జెడ్పిటిసి మాట్లాడుతూ కొమురవెల్లిలో జిల్లా పరిషత్ హై స్కూల్ నిర్మాణానికి సెంట్రింగ్ పనుల కోసం చెక్కలను నిర్మించి, నిధులు రావట్లేదని చెక్కలను తీసుకొని పోయారని వెంటనే భవన నిర్మాణం కొనసాగించాలని కోరారు. లద్నూరు పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత మూలంగా పి ఈ టి... సోషల్ తరగతి చెబుతున్నారని మద్దూర్ జెడ్పిటిసి ఆవేదన వ్యక్తం చేశారు. తాము సమావేశంలో ప్రశ్నించిన ప్రశ్నలకు పరిష్కారాలు దొరకడం లేదని , సమావేశాలు నిర్వహించడం ఎందుకని మండిపడ్డారు. ఇదే విషయంపై జెడ్పి చైర్పర్సన్ రోజా శర్మ మాట్లాడుతూ దేశం మొత్తం సిద్దిపేట వైపు చూస్తుందని, సిద్దిపేట అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని , ఏదో చిన్న సమస్యలను చూపి సమావేశాలు ఎందుకని మాట్లాడడం సరైన విషయం కాదని.... అనడంతో గిరి కొండల్ రెడ్డికి... జెడ్పి చైర్ పర్సన్ కు మధ్య కొంత సేపు వాగ్వివాదం చోటు చేసుకుంది. వర్గల్ జడ్పిటిసి మాట్లాడుతూ తమ మండలంలో పింఛన్లు మంజూరు అయినా పదిమందికి కార్డులు పంచామని, కానీ ఇప్పటివరకు వారి కి అమౌంట్ రావడం లేదని , కళ్యాణ లక్ష్మి కోసం గెజిటెడ్ సంతకాలు పెట్టడానికి అధికారులు ఇబ్బందికి గురిచేస్తున్నారని, మండలానికి ఒక అధికారిని గెజిటెడ్ సంతకాల కోసం కేటాయించాలని కోరారు. చేర్యాల ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో 74 మందికి పింఛన్ కార్డులు పంచామని, కేవలం నలుగురు ఐదుగురికి మాత్రమే పింఛన్లు వస్తున్నాయని, మిగతా వారికి రావడం లేదని అన్నారు. డి ఆర్ డి ఎ పి డి మాట్లాడుతూ ప్రస్తుతం భర్త చనిపోతే భార్యకు... భార్య చనిపోతే భర్తకు పింఛన్లు వస్తున్నాయని... మిగతావి ప్రభుత్వం ఎప్పుడు మంజూరు చేస్తే అప్పుడు వస్తాయని అన్నారు. జయదేవ్పూర్ జెడ్పిటిసి మాట్లాడుతూ వైద్యశాఖ అధికారికి తాను ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోను ఎత్తడం లేదని, తిరిగి ఫోన్ చేయడం లేదని, తమ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ రాకుండా రహదారిని కొంతమంది ఆక్రమించారని, ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఆరోగ్య కేంద్రాలలో జరిగే సమావేశాలకు జెడ్పీటీసీలను కూడా పిలవాలని కోరారు. హుస్నాబాద్ జడ్పిటిసి మాట్లాడుతూ తమ ప్రాంతంలో ప్రమాదాలు జరిగితే అన్ని సౌకర్యాలు ఉన్నాయని మంత్రి చెప్పిన మాటలను విని సిద్దిపేట ఆసుపత్రికి పంపిస్తే , ఇక్కడ వైద్యులు రోగులను పట్టించుకోకుండా వెంటనే హైదరాబాద్ కు పంపిస్తున్నారని, ఇక్కడ సౌకర్యాలు లేవా అని ప్రశ్నించారు. జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న హరీశ్ రావు మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ప్రతి మంగళవారం ఆరోగ్య కేంద్రాలలో మహిళలకు మాత్రమే చూస్తున్నారని, సర్ఫ్ ఉద్యోగుల ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ తీసుకోవడం పట్ల జిల్లా మహిళల పక్షాన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. చెబుతున్నట్లు తెలిపారు. త్రీ పేజ్ కరెంటు 24 గంటలు ఇవ్వడం లేదని అధికారులు ఒప్పుకోవాలని, ఎక్కడైనా 24 గంటలు త్రీఫేస్ ఇచ్చినట్లయితే తమకు చూపించాలని మద్దూరు జెడ్పిటిసి గిరికొండలు రెడ్డి అధికారులను ప్రశ్నించారు. జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ మాట్లాడుతూ మంత్రి హరీశ్ రావు , సీఎం కేసీఆర్ సహకారంతో సిద్దిపేట దేశవ్యాప్తంగా అనేక అవార్డులను పొందిందని, అన్ని రంగాలలో ముందున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అదనపు కలెక్టర్ ముజుమిల్ ఖాన్, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ (ఎం) జనచైతన్య యాత్రను జయప్రదం చేద్దాం

- బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిద్దాం
- దుబ్బాకలో సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల

నవతెలంగాణ-దుబ్బాక

బీజేపీ మతోన్మాద, కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఐ (ఎం) అఖిల భారత కమిటీ చేపడుతున్న జన చైతన్య యాత్రను జయప్రదం చేద్దామని సీపీఐ (ఎం) పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ కోరారు. సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని సీపీఐ (ఎం) కార్యాలయం వద్ద యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతుందని దేశ ప్రజలపైన భారాలను మోపుతూ ప్రజావ్యతిరేక పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. 2014 బీజేపీ అధికారంలోకి రాకముందు రూ.410 ఉన్న గ్యాస్ సిలిండర్ నేడు రూ.1200లకు పెంచి పేద ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. ప్రపంచ మానవ అభివృద్ధి ఆకలి సూచిలో మన దేశం 141 స్థానానికి దిగజారిందని దీనికి మోడీ, బీజేపీ ప్రభుత్వ విధానాలే కారణమని విమర్శించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని గద్దెనెక్కాక ఉన్న ఉద్యోగాలను ఊడతీస్తూ నిరుద్యోగాన్ని విపరీతంగా పెంచి ప్రజా వ్యతిరేక పరిపాలన కొనసాగిస్తుందని మండిపడ్డారు. మతోన్మాద విధానాలతో మత విద్వేషాలు రెచ్చగొడుతూ దేశ ఐక్యతకు విఘాతం కల్పిస్తూ పరిపాలిస్తుందని విమర్శించారు. దేశంలో దళిత, గిరిజన, మహిళ, మైనార్టీ, బీసీలపైన నిరంతరం దాడులు జరుగుతున్నాయన్నారు. అధికార యంత్రాంగాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తుందని మండిపడ్డారు. న్యాయవ్యవస్థను కూడా బీజేపీ తన ఆధీనంలోకి తెచ్చుకొని రాజ్యాంగ వ్యతిరేక పరిపాలన కొనసాగిస్తుందని విమర్శించారు. సీపీఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో ఈ నెల 23న ప్రారంభమయ్యే జన చైతన్య యాత్ర 26వ తేదీ సాయంత్రం సిద్దిపేటకు చేరుకుంటుందన్నారు. 27న సిద్దిపేట పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహిసున్నామని తెలిపారు .ఈ యాత్రలో బీజేపీ పాలనను వ్యతిరేకిస్తున్న అభ్యుదయ వాదులు, ప్రజాస్వామిక వాదులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సీపీఐ (ఎం) పార్టీ కార్యకర్తలు కొంపల్లి భాస్కర్, రాజు, శంకర్, బాల్ రాజు, అల్లావుద్దీన్ తదితరులున్నారు.



లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు.
- మంత్రి హరీశ్‌రావు క్యాంపు కార్యాలయం ముట్టడి
- కాంగ్రెస్ పార్టీ నాయకులు దరిపల్లి చంద్రం ఆంక్ష రెడ్డి, సూర్య వర్మ అత్తు ఇమామ్

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

టీఎస్పీఎస్సీ లీకేజీ ఘటనలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి నిందితులు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నాయకులు దరిపల్లి చంద్రం, ఆంక్ష రెడ్డి, సూర్య వర్మ, అత్తు ఇమామ్‌లు డిమాండ్ చేశారు. సిద్దిపేట పట్టణంలో సోమవారం స్థానిక బ్లాక్ ఆఫీస్ చౌరస్తా వద్ద టిఎస్పిఎస్సి లీకేజ్ ఘటనను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ ఆధ్వర్యంలో ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీని దహనం చేశారు. అనంతరం మంత్రి హరీశ్‌రావు క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వారిని అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం వస్తుందన్న ఆశతో నిరుద్యోగులు పైసా పైసా కూడా పెట్టుకుని కోచింగ్ సెంటర్లకు వెళ్లారని, కానీ వారి ఆశలపై నీళ్లు చల్లేలా ప్రభుత్వానికి సంబంధించిన వ్యక్తులు లీకేజీ చేయడం దారుణమన్నారు. కేటీఆర్ పిఏ హస్తం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయన్నారు. ప్రభుత్వానికి చెందిన సిట్‌పై తమకు నమ్మకం లేదని సిబిఐ లేదా సిట్టింగ్ జడ్జితో పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఓవైపు నోటిఫికేషన్‌లు ఇస్తు మరోవైపు ప్రభుత్వానికి చెందిన మంత్రులకు సంబంధించిన వ్యక్తులు లీకేజ్‌లకు పాల్పడడం దారుణమన్నారు. దీనివల్ల ఎన్నో నెలలుగా కష్టపడి పరీక్షలు రాసిన నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేలా టీఎస్పీఎస్సీ సరైన నిర్ణయం తీసుకోవాలని, ప్రస్తుతం ఉన్న టీఎస్పీఎస్సీ కమిటీని రద్దుచేసి ప్రభుత్వం మరో కమిటీ నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాలిక్, కలేముద్దిన్, మండల అధ్యక్షులు తప్పెట శంకర్, బిక్షపతి, బర్మా రామచంద్రం, గ్యదరి మధు, రాజ్బీర్ గయాజుద్దీన్ రశీద్, మల్లేశం, అజ్జు యాదవ్ జాకీర్ నరసారెడ్డి సద్దాం మున్నా, తదితరులు పాల్గొన్నారు.





ప్రజావాణికి 43 అర్జీలు

నవతెలంగాణ-సంగారెడ్డి

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్ రెవిన్యూ డివిజనల్ అధికారులు నగేష్, రమేష్ బాబు, అంబాదాస్‌లు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (43 దరఖాస్తులు రాగా, రెవెన్యూ శాఖకు సంబంధించి 18, ఇతర శాఖలకు సంబంధించి 25 దరఖాస్తులు ఉన్నాయి. భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పింఛన్లు, స్వయం ఉపాధికి రుణం మంజూరు,తదితర సమస్యలపై అర్జీలు అందాయి. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ,తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు ప్రశాంతం

నవతెలంగాణ-సంగారెడ్డి

ఇంటర్ పరీక్షల్లో భాగంగా సోమవారం ఇంటర్ ఫస్ట్ ఇయర్ మ్యాథ్స్ -1 ఎ, బాటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్ రామ్ తెలిపారు. సోమవారం జరిగిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు జిల్లాలో 95.62 శాతం అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. మొత్తం 20,444 మంది విద్యార్థులకు గాను 19,548 మంది విద్యార్థులు హాజరయ్యారని, 896 మంది గైరాజరైనట్లు తెలిపారు. ఏలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. డిఈసీ మెంబర్లు 4 పరీక్షా కేంద్రాలను, హెచ్ పి సి సభ్యులు 4 , ఫ్లయింగ్ స్క్వాడ్స్ 14, సిట్టింగ్స్ స్క్వాడ్స్ 4 కేంద్రాలను, డి ఐ ఈ ఓ 3 కేంద్రాలను సందర్శించినట్లు తెలిపారు.



బీరప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి లక్ష విరాళం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని కానుకుంట గ్రామంలో బీరప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాలలో దేవాలయాలు నిర్మించుకొని పూజలు చేసిన పుడే మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు. దేవాలయాల నిర్మాణానికి తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బేకు నీలమ్మ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజాద్ ఖాన్, వెంకటేష్, యాదగిరి, నరసింహ రెడ్డి, భిక్షపతి, ఎస్ వెంకటయ్య, బీరప్ప, మల్లేష్, బి వెంకటయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు



అనుమతులు లేకుండా సమ్మర్ క్యాంప్

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ఎంఈఓ అనుమతులు ఇచ్చారని చెబుతూ.. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వైస్సార్ కాలనీలో 'అల్ఫాబిట్ సమ్మర్ క్యాంప్' పేరిట ఉదయం గం 08.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు తరగతులు నడిపిస్తున్నారు. ఈ మేరకు గత నెల రోజులుగా రకరకాలుగా ఆర్భాటంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. స్పోకెన్ ఇంగ్లీష్, హ్యాండ్ రైటింగ్ ప్రాక్టీస్, డ్రాయింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, స్టోరీ టెల్లింగ్,ఫోన్ విత్ ఇంగ్లీష్, యాక్టివిటీస్,యోగ, వెస్టర్న్ డాన్స్, స్టేజ్ ప్రెజెన్స్ నిర్వహిస్తామని నిర్వాహకులు చెబుతున్నారు. ఒకపూట బడులు ఇటీవలే ప్రారంభం అవ్వగా ఇప్పుడే సమ్మర్ క్యాంపులు ఏంటని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఎంఈఓ వివరణ కోరగా.. ఈ సమ్మర్ క్యాంపునకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. సమ్మర్ క్యాంప్ నిర్వహించే వసతులు లేవని.. ఈ క్యాంప్ ఏర్పాటు నిలిపివేయాలని నిర్వాహకులు సూచించినట్టు తెలిపారు.

మున్సిపల్ కమిషనరేట్ ఎదుట ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-సంగారెడ్డి



మున్సిపాల్టీలో కొందరు ఎలాంటి పనులు చేయకుండానే వేతనాలు తీసుకుంటున్నారని ఆరోపిస్తూ పలువురు ఉద్యోగులు సోమవారం కమిషనరేట్ ఎదుట పరేడ్ నిర్వహించారు. మున్సిపాలిటీలో సుమారు 100 మంది వరకు ఎలాంటి పని చేయకుండా వేతనాలను తీసుకుంటున్నారని ఆరోపించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తన బంధువులకు మున్సిపాలిటీలో ఉద్యోగాలనిపించి.. ఎలాంటి పని చేయకుండా వేతనాలను ఇప్పిస్తున్నారని ప్రధానంగా ఆరోపిస్తూ.. పరేడ్ చేశారు. కాగా మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ స్పందించి.. ఉద్యోగులను పిలిపించి శాఖల వారీగా కౌన్సిలర్ల ముందే వారి వివరాలను సేకరించారు. కౌన్సిలర్లు అనుమానం వ్యక్తం చేసిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పేర్లను నోట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. మున్సిపల్ ఏ వన్ గ్రేడ్ ఉన్నా.. ఇక్కడ ఎలాంటి అభివృద్ధి జరగడం లేదన్నారు. ప్రతీ విషయంలో అవినీతి జరుగుతుందని ఆరోపణలు చేశారు. ఈ అవినీతిలో మున్సిపల్ చైర్ పర్సన్‌తో పాటు కమిషనర్‌కు కూడా వాటా ఉందని ఆరోపించారు. కొంతమంది కౌన్సిలర్ల పిల్లలు కూడా ఉద్యోగాలు చేస్తున్నారని తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు. పనికి రాకుండా అటెండెన్స్ రిజిస్టర్‌లో పూర్తిగా పనిచేసినట్టు నమోదు అవుతుందని.. ఆ రిజిస్టర్లను మీడియాకు చూపించారు. దీనిపై విచారణ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని.. కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అవినీతి జరుగుతుందని కౌన్సిలర్ల ఫిర్యాదు మేరకు పరేడ్ నిర్వహించామని.. దాంట్లో వారి అనుమానాలు వ్యక్తం చేసిన వారిని విచారించి పూర్తి సమాచారాన్ని తెలుసుకుంటామన్నారు. ఎవరైనా హెచ్చోడీలు అవినీతికి పాల్పడినట్లు ఉంటే వారిపై మున్సిపల్ శాఖ ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

బొల్లారం మున్సిపాలిటీలో సైన్స్ ఫెస్ట్



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మున్సిపాల్టీలోని బొల్లారం పబ్లిక్ స్కూల్లో సైన్స్ ఫెస్ట్‌ను విద్యార్థినీ-విద్యార్థుల మధ్య సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి హాజరై.. పాఠశాల 23 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల యాజమాన్యానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు అతి ముఖ్యమైనది సమయపాలన అని.. దానిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు సమయాన్ని వృథా చేయొద్దన్నారు. అందుకు తల్లిదండ్రుల సహకారం కూడా చాలా అవసరమన్నారు. ఒక మారుమూల గ్రామంలో పుట్టి మిస్సైల్ మ్యాన్‌గా రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన ఏపిజె అబ్దుల్ కలాం జీవితమే అందరికీ ఆదర్శమన్నారు. అనంతరం పాఠశాల ఆధ్వర్యంలో అనిల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొల్లారం కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు కటారం శ్రీనివాస్, పాస్టర్ జోబాబు, బొల్లారం పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ ప్రభు కుమార్, సెయింట్ జాన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, బొల్లారం పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులు,విద్యార్థినీ-విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా పత్రాల లీకులకు నిరసనగా బీజేపీ దీక్ష

నవతెలంగాణ-సంగారెడ్డి



టీఎస్‌పీఎస్సీ పరీక్షా పత్రాల లీకులకు నిరసనగా బీజేపీ సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ రాజేశ్వరరావు దేశ్‌పాండే ఆధ్వర్యంలో సోమవారం కొత్త బస్టాండ్ వద్ద నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడింది నీళ్ళు, నిధులు, నియామకాలు కోసమే అన్నారు. టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్లు రాగా.. ఎంతోమంది నిరుద్యోగులు వ్యయ ప్రయాసలకు ఒర్చి ఏండ్లుగా శిక్షణ తీసుకుంటున్నారన్నారు. అలాంటిది కొందరు పేపర్ లీక్‌లు చేయడంతో వారి భవిష్యత్ దెబ్బతినే ప్రమాదమున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. జూన్ 11న మళ్లీ పరీక్షలు నిర్వహిస్తే ప్రిలిమినరీ పరీక్షలు వచ్చేసరికి ఎన్నికల కోడ్ వస్తుందని.. ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లో ఉద్యోగాలు ఇవ్వద్దని కంకణం కట్టుకున్నదని దుయ్యబట్టారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకూ బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు, డాక్టర్ రాజు గౌడ్, కొండాపురం జగన్, రవిశంకర్, విష్ణువర్ధన్ రెడ్డి, ఆకుల సాయి, మందుల నాగరాజ్, పవన్ ముదిరాజ్, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పెండ్లికి పుస్తెమెట్టెల సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని పెద్దమ్మ గూడెం గ్రామానికి చెందిన ఎర్రంతగారి కృష్ణ, బుచ్చమ్మ దంపతుల కుమారుడు వంశీ వివాహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నేత, చిట్కుల్ గ్రామ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ సోమవారం పుస్తెమెట్టెలు బహుకరించారు. కాగా సాయం అందుకున్న కుటుంబ సభ్యులు, ఎన్ఎంఆర్ యువసేన ప్రతినిధులు నీలం మధు ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ఎంఆర్ యువసేన నాయకులు సాయిరాం యాదవ్, హనుమంతు యాద వ్, మహేష్ యాదవ్, నర్సింలు యాదవ్, మహేష్ యాదవ్, నాగరాజు యాదవ్, నవీన్ యాదవ్, పవన్ యాదవ్, సందీప్ యాదవ్, అరవింద్ యాదవ్ పాల్గొన్నారు.



రేంజితల్ ప్రభుత్వ పాఠశాలలో హ్యాపీనెస్ డే

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇంటర్నేషనల్ డే ఆఫ్ హ్యాపీనెస్‌ను విద్యార్థులు సోమవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు జోక్స్, కామెడీ, కథలు, గేయాలు, నృత్యాలు, పెయింటింగ్, పోటీలు నిర్వహించారు. కాగా పిల్లల సందడితో పాఠశాల ప్రాంగణం ఉత్సాహంగా కనిపించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సఫియా సుల్తానా, ఉపాధ్యాయులు నటరాజ్, జ్యోతి, విద్యార్థులు ఉన్నారు.



కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

ప్రభుత్వం చేపట్టిన మైనార్టీ కార్పొరేషన్ల రుణాల ఎంపిక కోసం సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు చేపట్టారు. మైనార్టీ రుణాల కోసం 245 దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు న్యాల్‌కల్, హదూనూర్, కొత్తూరు (బి), చాల్కి బ్యాంకుల అధికారులు ఇంటర్వ్యూలు చేపట్టి.. దరఖాస్తులను పరిశీలించారు. 1 లక్ష రూపాయల రుణాలకు 14, 2 లక్షల రుణాలకు 4 దరఖాస్తులు ఉన్నాయన్నారు. గ్రౌండింగ్ కోసం పరిశీలించి జిల్లా మైనార్టీ కార్యాలయాలకు పంపిస్తామని ఎంపీడీవో వెంకట్ రెడ్డి తెలిపారు. వివిధ బ్యాంకుల అధికారులు, మండల అధికారులు రాజేష్, సురేష్, గణేష్ పూర్ ఉప సర్పంచ్ గౌసొద్దీన్, మిర్జాపూర్ (బి) షఫీయోద్దీన్ , సంజీవ్ , వివిధ గ్రామాల రుణాల లబ్ధిదారులు ఉన్నారు.



సదాశివపేటలో కేపీఎస్ బీకేఎస్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎంఆర్ఎఫ్ కేపీఎస్ బీకేఎస్ పార్టీ కార్యాలయాన్ని కేపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తగొల్ల చంద్రశేఖర్ ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఎంఆర్ఎఫ్ ఫ్యాక్టరీలో జరగబోయే వేతన ఒప్పందం గురించి.. సంగారెడ్డి శాసనసభ్యులు తూర్పు జయప్రకాష్ రెడ్డి మరియు బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్మికుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కెపిఎస్ యూనియన్ బోనకుర్తి మల్లేశం, నారాయణ,విష్ణువర్ధన్ రెడ్డి, శివరాం, జనార్దన్, అంజయ్య, విట్టల్, శ్రీనివాస్ చారి, మరియు బీకేఎస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ధనరాజు, హనుమయ్య, గోపాల్, ముకుందం, బందయ్య, రాజు,మరియు బీకేఎస్ కెపిఎస్ కార్యకర్తలు హాజరయ్యారు.



అక్రమ కట్టడాల తొలగింపు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రామ్‌తీర్థంలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను అధికారులు సోమవారం తొలగించారు. గ్రామంలోని 147 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో జేసీబీ తో సాయంతో తొలగించారు. కాగా ఇంటి కట్టడాలను తొలగించవద్దంటూ కొందరు అడ్డుకున్నారు.

అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



నవ తెలంగాణ -గజ్వేల్

పేపర్ లీకేజ్ ద్వారా నష్టపోయిన వారికి లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని బిజెపి డిమాండ్ చేసింది. సోమవారం గజ్వేల్ ఇంద్ర పార్క్ చౌరస్తాలో ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ఎల్లురామిరెడ్డి, గురువారెడ్డి మాట్లాడుతూ పేపర్ లీకేజీలో ప్రభుత్వ హస్తం ఉందని వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని వారు మండిపడ్డారు. ఎన్నో రోజులుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు పేపర్ లీకేజీ నష్టపరిచినట్లు వారు చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పేర్ల శ్రీనివాస్, రాములు, సాయిబాబా, సురేష్ మహేష్, మనోహర్ యాదవ్, ఉప్పుల మధు, అశోక్ గౌడ్, శివకుమార్, శ్రీనివాస్, వెంకట్ గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేటలో ఘనంగా ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు.



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

బీజేపీ రాష్ట్ర నాయకులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలను పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సోమవారం మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేశారు. అనంతరం పేట మండల బీజేపీ అధ్యక్షులు కోన విట్టల్ మాట్లాడుతూ జనం మెచ్చిన నేత, ప్రజల సమస్యలను నిరంతరం పరిష్కరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడు ఈటెల రాజేందర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ బీజేపీ పట్టణ అధ్యక్షులు పత్రి రామకృష్ణ, మండల బీజేపీ నాయకులు మంగలి కృష్ణ బండల శ్రావణ్ కుమార్, దమ్ము సాయిలు, సురేష్, బూగూడాల కృష్ణ కుమార్, అనిల్, సాయిలు, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

పదిలో పదికి పది జీపీఏ సాధించాలి



నవతెలంగాణ-టేక్మాల్

పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 10కి 10 జీపీఏ సాధించాలని జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ మజార్ అన్నారు. సోమవారం జెడ్పీహెచ్ఎస్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్‌ను మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మజార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సర్వాణి సరోజ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భక్తుల కిషోర్, సుధాకర్, మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు మహేష్ రెడ్డి, నాయకులు సల్ల అనిల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రోళ్ల ప్రవీణ్, ఆసిఫ్ బాబా తదితరులు పాల్గొన్నారు. ప్రధాన ఉపాధ్యాయురాలు సుజాత, ఎస్ఎంసి చైర్మన్ గంపల నారాయణ, పాఠశాల సిబ్బంది మజార్‌ను అభినందించారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో దాదాపు రూ.60 లక్షలతో మంజూరైన సిసి రోడ్ల పనులను ప్రారంభించినట్లు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. గజ్వేల్ పట్టణం రూపురేఖలు మారిపోయాయన్నారు. గజ్వేల్ అన్ని రంగాలలో అన్ని హంగులతో అభివృద్ధి చెందుతుందన్నారు, గజ్వేల్‌లోని అన్ని వార్డులలో డ్రైనేజీ పనులు పూర్తి దశలో ఉన్నాయన్నారు. గజ్వేల్‌లోని వార్డులలో సిసి రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, స్థానిక కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, ఎంపీపీ అమరావతి, ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి నాయకులు తల కొక్కుల దుర్గాప్రసాద్, తుమ్మ నరసింహులు, డాక్టర్ ఎల్లేష్ తదితులున్నారు

అందరూ అప్పులే మిగుల్చుతున్నారు..!

- ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మెల్యే రసమయి అసహనం
- అట్టహాసంగా ఆలయ కమిటీ ప్రమాణస్వీకారోత్సవం..
- ఆలయ కమిటీ చైర్మన్‌గా బండారి రాములు
- అనధికారికంగా ఇద్దరకి కమిటీలో స్థానం



నవతెలంగాణ-బెజ్జంకి

ఆలయాభివృద్ధికి తమ వంతు తోడ్పాటునందించకుండా గత కొన్ని ఎండ్లుగా బాధ్యతలు నిర్వహించిన ఆలయ పాలకవర్గ సభ్యులందరూ అప్పులే మిగుల్చుతున్నారని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అసహనం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద ఈఓ విశ్వనాథ శర్మ అద్వర్యంలో నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం అట్టహాసంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక టీటీడీ కల్యాణ మండపం అవరణంలో ఏర్పాటు చేసిన ఆలయ పాలకవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గ చైర్మన్ బండారి రాములు, సభ్యులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తుల కోరికలు తీర్చే ఇలవెల్పుగా లక్ష్మీనరసింహ స్వామి ప్రసిద్ధిగాంచారని, ఆలయ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మిస్తున్న అరుంధతి కల్యాణ మండపం పనులను పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు. ఎంపీపీ నిర్మల, సర్పంచ్ ద్యావనపల్లి మంజుల, ఎఎంసీ చైర్మన్ రాజయ్య,ఎంపీటీసీ గుభిరే శారధ,ఆలయ అధికారులు, నూతన పాలకవర్గం సభ్యులు, అయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు, గ్రామస్తులు హజరయ్యారు.

ఇద్దరి సభ్యుల ప్రమాణస్వీకారంపై ఆరోపణలు

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నూతన ఆలయ పాలక వర్గ కమిటీలో 5 మంది సభ్యులకు అధికారులు అధికారికంగా స్థానం కల్పించారు. ప్రమాణస్వీకారోత్సవంలో దేవాదాయశాఖ అధికారులు 7 మంది సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించడంపై ప్రజల్లో తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఆలయ నిబంధనలను పాతరేసి కమిటీలో స్థానం కల్పించని ఇద్దరి సభ్యులతో అధికారికంగా ప్రమాణస్వీకారోత్సవం చేయించడం ఆలయ పవిత్రతను మంటగలపడమేనని పలువురు స్థానికులు అగ్రహం వ్యక్తం చేశారు. నిబందనలు ఉల్లంఘించి వ్యవహరించిన ఆలయ అధికారులపై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు చేపట్టాలని మండల కేంద్రంలోని ప్రజలు కోరుతున్నారు.

పీఏసీఎస్ వైస్ చైర్మన్‌కు ప్రోటోకాల్..?

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నూతన ఆలయ పాలకవర్గ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై పీఏసీఎస్ వైస్ చైర్మన్‌కు ప్రోటోకాల్ కల్పించడంతో ప్రోటోకాల్ వివాదం తెరపైకి వచ్చింది. పీఏసీఎస్ పాలకవర్గంలోని వైస్ చైర్మన్ పోటోను ఫ్లెక్సీపై ఏర్పాటుచేసి ఎంపీ,ఎమ్మెల్సీ పోటోలను ఏర్పాటు చేయకపోవడం ప్రోటోకాల్ వ్యవస్థను కాలరాయడమేనని పలువురు స్థానికులు మండిపడుతున్నారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ కు ఆలయ కమిటి ప్రమాణ స్వీకారోత్సవంలో ప్రోటోకాల్ కల్పించినట్లు వైస్ ఎంపీపీ, ఏఎంసీ వైస్ చైర్మన్‌కు ప్రోటోకాల్ యందు స్థానం కల్పించకపోవడమేంటని పలువురు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఆలయ నియమ నిబంధనలను ఉల్లఘించి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆలయ దేవాదాయశాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

రామకోటిని సన్మానించిన భద్రాచలం సీఈవో శ్రవణ్ కుమార్



నవతెలంగాణ-గజ్వేల్

రామకోటి రామరాజును భద్రాచలం దేవస్థానం ముఖ్య కార్యదర్శి శ్రావణ్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణం కోసం గోటి తలంబ్రాల దీక్షలో పాల్గొనే అవకాశాన్ని సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజానికి ఇచ్చినట్లు అని చెప్పారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు ఆధ్వర్యంలో వాడ వాడలా వేలాది మంది భక్తులు రామనామ స్మరణ చేస్తూ గోటితో వొడ్లను ఓలిచారు. 20కిలోల పైగా గోటి తలంబ్రాలను సోమవారం భద్రాచల దేవస్థాన ఏఈవో శ్రవణ్ కుమార్ దేవస్థానంలోనే తలంబ్రాలకు ప్రత్యేక పూజ జరిపి రామకోటి రామరాజు అందజేశారు. ఈ సందర్భంగా భద్రాచల దేవస్థాన ఏఈవో శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాల రామకోటి రామరాజు కృషి పట్టదల ను ప్రశంసించారు. వేలాది మంది భక్తులచే రామనామం లిఖింప జేయడమే కాకుండా కోటి తలంబ్రాల దీక్షకు శ్రీకారం చుట్టి అద్భుతంగా నిర్వహించిన రామకోటి రామరాజుకు సీతారాముల పట్టువస్త్రాలను అందజేసి ఘనంగా సన్మానించి ఎన్నో కష్టాలను అనుభవిస్తున్న లెక్కచేయకుండా రాముని కోసమే తన జీవితాన్ని దారపోశాడని తాను కూడా చలించి తన వంతు ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాలయం సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, గజ్వేల్‌కు చెందిన అర్చకులు నక్క ప్రదీప్ శాస్త్రి పాల్గొన్నారు.

కంటి వెలుగుతో పేదల జీవితాల్లో వెలుగులు

28వ వార్డు కౌన్సిలర్ కలకుంట్ల మల్లికార్జున్, కో ఆప్షన్ సభ్యులు రుక్సర్ వహీద్ ఖాన్



నవ తెలంగాణ - సిద్దిపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని 28వ వార్డు కౌన్సిలర్ కలకుంట్ల మల్లికార్జున్ అన్నారు. గత ఏడు రోజులపాటు వార్డులోని ముర్షాద్ గడ్డ లోని అస్తనే నాయాబీ దర్గాలో కొనసాగుతున్న కంటి వెలుగు దాదాపు 1550 మంది చూపించుకుని, ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు , మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనార్సు ఆదేశాల మేరకు వార్డులోని ప్రజలందరికీ కంటి వెలుగు శిబిరంలో కంటి వెలుగు పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. కంటి వెలుగు శిబిరం విజయవంతం కృషిచేసిన వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఆర్ పి, ఆగన్వాడీ లను శాల్వాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆస్తానా నాయాబీ దర్గ పీఠాది పతి హాకీమ్ షరీఫ్ శిష్టి, వహీద్ ఖాన్, సంజీవ్, అక్బర్ షాబీర్ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం అదూకోవాలి

కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి డిమాండ్



నవతెలంగాణ-బెజ్జంకి

ఆకాలంగా కురిసిన వర్షాలు రైతులకు కనగండ్లు మిగిల్చాయని..ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు వర్షానికి నెలకోరగడం తీరని నష్టాన్ని కలిగించిదని పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అదూకోవాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఆకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఆకాలంగా కురిసిన వర్షానికి రైతులు సాగుచేసిన మొక్కజొన్న,పొద్దుతిరుగుడు పంటలు నెలకోరిగాయని.. కూరగాయలు,వరి పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయాధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి పంట నష్టంపై సమగ్ర నివేదిక రూపోందించి రైతులను ప్రభుత్వం అదుకునేలా ప్రత్యేక చోరవ చూపాలని రత్నాకర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరామనడం అవాస్తవం



నవతెలంగాణ-నంగునూరు

మా గొంతులో ప్రాణం ఉన్నన్ని రోజులు మేము బీఆర్ఎస్ పార్టీ లోనే ఉంటామని, హరీశన్న వెంటే ఉంటామని అక్కెనపల్లి గౌడ సంఘం సభ్యులు ముక్తకంఠంతో నినదించారు. చక్రధర్ గౌడ్ బీజేపిలో చేరి సిద్దిపేటకు వస్తున్న సందర్భంలో ఎవరో వ్యక్తులు తాము బీజేపిలో చేరినట్లు ఫ్లెక్సీలు తయారు చేయించడంపై అక్కెనపల్లి గౌడ సంఘం సభ్యులు, సోసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్, రైతు బంధు మండల సమితి అధ్యక్షులు బద్దిపడగ కృష్ణారెడ్డితో కలిసి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ అనుమతి లేకుండానే ఫ్లెక్సీల్లో ఫోటోలు వేసి దుష్ప్రచారానికి పాల్పడ్డారని మండిపడ్డారు. మా జీవితాంతం బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అక్కెనపల్లి గౌడ సంఘం అధ్యక్షులు గోనపల్లి మల్లేశం గౌడ్, బూరుగు శ్రీనివాస్ గౌడ్, గోనెపెల్లి యాదగిరి గౌడ్, బుర్ర రాజు గౌడ్, గోనెపల్లి గణేష్ గౌడ్, సాయిలు గౌడ్, మామిడి వెంకటేష్ గౌడ్, కడవెరుగు సదానందం గౌడ్, కడవెరుగు శ్రీనివాస్ గౌడ్, గోనెపల్లి యాదగిరి గౌడ్, కడవేరు శివకుమార్ గౌడ్, గోనెపల్లి సాయిల్ గౌడ్, అయిలేని యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు లాటరీ పద్ధతిలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపిక



సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఈ నెల 21వ తేదిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు లాటరీ నిర్వహించడం జరుగుతుం దని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. మంగళవారం ఉదయం 10:30 గంటలకు గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరి యంలో గజ్వేల్ ఆర్డిఓ ఆధ్వర్యంలో వీడియోగ్రఫీ మధ్య పారదర్శకంగా 1100 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపికకు లాటరీ తీయడం జరుగుతుందని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పొందేందుకు ఎలిజిబులిటీ జాబితాలో ఉన్న వారు ఉదయం 10:30 గంటలకు మహతి ఆధ్వర్యంలో వచ్చి లాటరీలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ తెలిపారు..

జన్మదిన కానుకగా పరీక్ష సామాగ్రి అందజేత



నవతెలంగాణ-దుబ్బాక

సిద్దిపేట లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ వినోద్ మొదాని తన 51 వ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో గల జెడ్ పి హెచ్ ఎస్ లో పదో తరగతి చదువుతున్న సుమారు 41 మంది విద్యార్థులకు పరీక్షలకవసరమయ్యే సామాగ్రిని వినోద్ మొదాని అందజేసినట్లు ఇంచార్జ్ హెచ్ఎం సిహెచ్.అనిల్ కుమార్ తెలిపారు. విద్యార్థులు బాగా చదివి టెన్త్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. లయన్స్ క్లబ్ మెంబర్,పాఠశాల జూనియర్ అసిస్టెంట్ చీకోటి చంద్రశేఖర్, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, సాదత్ అలీ, కేవీకే చారి, శ్రీదేవి, నరేందర్, కృష్ణమూర్తి, శ్రీకాంత్, బాలకృష్ణ, పద్మావతి, రాజేందర్, సి ఆర్.పి నవీన్ ఉన్నారు.

ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలం బూరుగుపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి తో కలిసి కంటి వెలుగు కేంద్రాన్ని బూరుగు పల్లి గ్రామ సర్పంచ్ వంటేరు విజయ్ వర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఒక్కరికి వెలుగు ఇచ్చేందుకు కంటి వెలుగు కార్యక్రమం తీసుకొచ్చారన్నారు. బూరుగుపల్లి గ్రామంలో ప్రతి ఇంటింటి తిరుగుతూ కంటి పరీక్ష చేయించుకోవాలని ఇప్పటికే ప్రచారం నిర్వహించామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బెండ మధు, కాప్షన్ ఎగ్బాల్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు, అధికారుల గ్రామస్తులు తదితరులున్నారు

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

నవతెలంగాణ-కొండపాక

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు వృద్ధుడు మృతి చెందిన సంఘటన కుకునూరు పల్లిలో గ్రామంలో చోటు చేసుకుంది. కుకునూరు పల్లి ఎస్సై పుష్పరాజ్ తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన రెడ్డమైన మల్లయ్య(65) రాజీవ్ రహదారి పక్కన సోమవారం ఉదయం టీ త్రాగడం కోసం నడుచుకుంటూ రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న మోటార్ సైకిల్ ఢీకొట్టింది. దాంతో ఆయన తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం గజ్వేల్ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలపడంతో మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ తెలిపారు.

డీఎస్సీ 2008 అభ్యర్థులను వెంటనే నియమించాలి

నవ తెలంగాణ- గజ్వేల్

డీఎస్సీ 2008 మెరిట్ అభ్యర్థులను వెంటనే నియమించాలని, కోర్టు తీర్పును గౌరవించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం గజ్వేల్ అంబేడ్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మహాధర్నకు వారు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలకు చెందిన డీఎస్సీ 2008 మెరిట్ అభ్యర్థులు కోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ ప్రభుత్వం త్వరగా అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ 2008 మెరిట్ అభ్యర్థులు శ్రీనివాస్ నాయక్, ఫరీద్, భాస్కర్, కొమ్ము యాదయ్య, సుజాత, ప్రమీల, కర్ణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి నాయిని యాదగిరి, ప్రశాంత్, బిజెపి పార్టీ నుండి శ్రీనివాస్, గురువారెడ్డి, టిఆర్టియు, టిపిటిఎఫ్, యుటిఎఫ్ తదిత ఉపాధ్యాయ సంఘాలు సంఘీభావం తెలిపారు.



విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నవ తెలంగాణ-సిద్దిపేట

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని 43 వ వార్డు కౌన్సిలర్ పూర్ణిమ ఎల్లం యాదవ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భగవంతయ్య అధ్యక్షతన 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదవాలని, పరీక్షలు బాగా రాసి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. మంత్రి హరీశ్ రావు ఆశయాలకు అనుగుణంగా సిద్దిపేట జిల్లాను రాష్ట్రంలో ప్రధమ స్థానంలో నిలపడానికి అందరమూ కృషి చేద్దామన్నారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, కంపాక్స్ బాక్సు లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భాస్కర్, మధు, శ్రీధర్, రామచంద్రం, పాల సాయిరాం, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లచ్చయ్య, పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ జే శ్రీనివాస్, ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, చంద్రశేఖర్, భూపాల్ రెడ్డి , ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్ , రవీందర్ రెడ్డి , మల్లయ్య, దామోదర్, అంజి రెడ్డి,



సందీప్ , ఫయాజుద్దీన్, రమాదేవి, సంధ్యారాణి, బాల లక్ష్మి ,సుమిత్ర , కరుణాదేవి , శంకరవ్వ, కౌసర్ సుల్తానా , బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఐకేపీ ఉద్యోగులు, సిబ్బందిని రెగ్యులరైజ్ చేసి జీతాలు పెంచడాన్ని హర్షిస్తూ సోమవారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే సతీష్ కుమార్, ఐకెపి ఉద్యోగులు, సిబ్బంది సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఐకేపీలో పనిచేస్తున్న సిబ్బందిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లకావత్ మానస , ఏపిఎం శ్రీనివాస్, తిరుపతి, సంపత్, కుమార స్వామి, సీసీలు తిరుపతి, రాజు, ప్రసాద్ ,అశోక్ , రవి, రాజమౌళి, బిక్షపతి



తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్ తగిలి యువ రైతు మృతి



నవతెలంగాణ-సిద్దిపటరూరల్

కరెంటు షాక్ తగిలి యువ రైతు మృతి చెందిన సంఘటన సోమవారం నారాయ ణరావుపే ట మండల పరిధిలోని జక్కాపూ ర్ గ్రామంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జక్కాపూర్‌కు చెందిన బాయి మీది రాజు (32) రోజువారీగా వ్యవసాయ పనుల నిమిత్తం బావి వద్దకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్ళాడు. ఈ క్రమంలో మధ్యాహ్నం అయినా రాజు ఇంటికి తిరిగి రాకపోవడంతో తండ్రి రాములు పొలం వద్దకు వెళ్లి చూడగా కరెంటు స్టార్టర్ వద్ద కరెంటు షాక్‌కు గురై కింద పడిపోయి ఉండడానికి గమనించాడు. దీంతో తండ్రి రాములు స్థానికులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్నారు. కరెంట్ షాక్‌కు గురై మృతి చెందిన రాజును గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించా రు. అనంతరం పోస్ట్ మార్టం నిమిత్తం సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు . తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

నాడు కరువు..నేడు జలకల



నవతెలంగాణ-నిజాంపేట

ఆ నాడు మెదక్ జిల్లాలోని నిజాంపేట మండలం కరువుతో కొట్టుమిట్టాడుతుండేది. జులై 1 2019లో జల శక్తి అభియాన్‌లో భాగంగా నిజాంపేట మండలాన్ని ఎంపిక చేశారు. ఎక్కడ 600 ఫీట్లకు బోర్లు వేసినప్పటికీ సుక్క నీరు రాని పరిస్థితి. కేంద్ర ప్రభుత్వ అధికారులు వచ్చి ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, వర్షాలు కురవాలంటే హరితహారం మొక్కలు నాటాలని, ఎక్కడి నీటిని అక్కడనే ఓడిసి పట్టాలని అధికారులు సూచనలు చేశారు. కానీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టులను కట్టించి వాటి ద్వారా కాల్వలతో నిజాంపేట మండలంలోని బచ్చు రాజు పల్లి చెరువులను నింపడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నిజాంపేట మండలానికి కాళేశ్వరం నీటిని తెప్పించిన సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికి గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

బోరుబావుల్లో పుష్కలంగా నీరు



గాజులపల్లి నరసవ్వ, బచ్చు రాజు పల్లి సర్పంచ్

మా గ్రామంలో కాళేశ్వరం నీటితో చెరువులు నింపడంతో బోరుబావుల్లో నీరు పుష్కలంగా వస్తున్నాయి గతంలో యాసంగి పంటలు ఎక్కడ చూసినా ఎండిపోయి ఉండేవి. కానీ ఇప్పుడు చెరువులు కుంటలు నిండడంతో గ్రామంలోని పంటలు పచ్చదనంతో కలకలలాడుతున్నాయి, ప్రత్యేకంగా సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు.



నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించాలి

నవతెలంగాణ-కోహెడ

వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం అన్నారు. మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామా లలో వడగండ్ల వాన వర్షంతో నష్టపోయిన రైతులను కలిసి నష్టాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, వరి, మామిడి తోటలు పండించే రైతులకు పంట నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తీగలకుంటపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి, బిజెపి గ్రామశాఖ అధ్యక్షుడు గొట్టం తిరుపతి రెడ్డి, పార్టీ శ్రేణులు పిల్లి నర్సయ్య గౌడ్, జాలిగం రమేష్, బిజెవైఎం మండల అధ్యక్షుడు కంది సత్యనారాయణ రెడ్డి, ముంజ సాగర్ గౌడ్, పార్టీ శ్రేణులు రైతులు మెతుకు మోహన్ రెడ్డి ఉన్నారు.

నవతెలంగాణ 8
సంగారెడ్డి
మంగళవారం 21 మార్చి 2023

వేలంలో వారాంతపు సంతను దక్కించుకున్న శ్రీనివాస్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీలో ప్రతి మంగళవారం నిర్వహించే వారాంతపు సంత(అంగడి)కు సంబంధించిన 2023-24 ఆర్థిక సంవత్సరానికి సోమవారం మున్సిపల్ కార్యాలయంలో వేలం పాట నిర్వహించారు. ఈ పాటలో ముగ్గురు పాల్గొనగా చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన వెలుగల శ్రీనివాస్ రూ.4.33 లక్షలకు పాట పాడి దక్కించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి,కమిషనర్ జి.రాజేంద్ర కుమార్,కౌన్సిలర్లు చెవిటి లింగం, మంగోలు చంటి, ఆడెపు నరేందర్, తుమ్మలపల్లి లీల, కో ఆప్షన్ సభ్యులు పచ్చిమడ్ల అంజనీ దేవి,ఆరోగ్య రెడ్డి, నాయకులు ఎక్బాల్, సంజీవ్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బలహీనవర్గాల అభివృద్ధే లక్ష్యం



నవతెలంగాణ రాయపోల్

బడుగు బలహీనవర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందని పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్, మంతూర్ సర్పంచ్ గొర్రె వెంకట రామిరెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండలం మంతూర్ గ్రామానికి చెందిన దుడుక యాదయ్యకు రూ.1,14,500 సీఎంఆర్ఎఫ్ చెక్కు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సంతోష్, వార్డు సభ్యులు పాల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, దండు స్వామి, బాగి రెడ్డి, కృష్ణ, స్వామి, షాదుల్, జాంగిర్, నరసింహులు, చిరంజీవి, కనకయ్య శ్రీను, యాదగిరి, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప కల్యాణంలో నేతలు



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ మండలంలోని కొల్గురు గ్రామంలో సోమవారం నిర్వహించిన బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవం ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి స్థానిక సర్పంచ్ మల్లం రాజు, ఎంపిటిసి గొడుగు జ్యోతి స్వామి,కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, గజ్వేల్ మండల బిసి సెల్ పురం ఆంజనేయులు గ్రామ అధ్యక్షులు నరేష్ గౌడ్,ఉప సర్పంచ్ స్వామి,కొండల్ రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిదిలోని అలిరాజపేట్ గ్రామంలో కొత్త మీరా బాయి హాస్పిటల్ సౌజన్యంతో వైద్యులు కొత్త ప్రేమ్ కిషోర్, కొత్త రచనల సహకారంతో సర్పంచ్ లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అలిరాజపేట్ గ్రామంలో సోమవారం ఉచిత్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 120 మందికి చికిత్సలు అందించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది శ్యామ్ సుందర్, నందకిషోర్, స్థానిక వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం కొల్గురు గ్రామానికి చెందిన గంగాధర్ కిష్టయ్యకు రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించినట్లు గజ్వేల్ మండలం కొల్గురు ఎంపీటీసీ జ్యోతి స్వామి తెలిపారు. కార్యక్రమంలో గజ్వేల్ మండల బిసిసెల్ అధ్యక్షులు పురం ఆంజనేయులు, గ్రామ నాయకులు ఎర్రవల్లి నరేష్ గౌడ్,గ్రామ వార్డు మెంబెర్ దామగాళ్ల ప్రభాకర్,గ్రామ సీనియర్ నాయకులు సురేందర్,యాదగౌడ్, లక్ష్మి నర్సయ్య,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి



నవ తెలంగాణ కొండపాక

కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి అన్నారు సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని విశ్వనాథ్ పల్లి రవీంద్ర నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని 271 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిని కబ్జా చేశారన్నారు. కబ్జా అయిన భూమిని రెవెన్యూ అధికారులు విచారణ చేసి స్వాధీనం చేసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

సజావుగా ఇంటర్ పరీక్షలు

నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాకలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా కొనసాగుతున్నాయి. సోమవారం దుబ్బాకలోని ప్రభుత్వ జూనియర్,వాగ్దేవి,ఎస్ ఆర్ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో మ్యాత్స్-1ఏ, బోటనీ-1,పొలిటికల్ సైన్స్-1 పరీక్షలు రాసేందుకు 755 మంది విద్యార్థులు హాజరుకాగా 53 మంది గైర్హాజరయ్యారు.

నేడు మర్కుక్‌లో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-మర్కుక్



ప్రభుత్వ ప్రతి ష్ఠాత్మకంగా చేపడుతున్న రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని మండల కేంద్రమైన మర్కుక్ గ్రామంలో మంగళవారం ఎమ్మెల్సీ వంటేరు యాదవ్ రెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి, మర్కుక్ ఎంపీపీ పాండుగౌడ్, జడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాం చంద్రం యాదవ్,బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ మంద బాల్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ తెలిపారు. గ్రామ ప్రజలు సద్వినియోగం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆరోగ్య తెలంగాణయే ప్రభుత్వ లక్ష్యం

జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి



నవ తెలంగాణ-మద్దూరు

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. మద్దూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆయుష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మేధోశక్తి పెంపునకు బ్రహ్మజ్ఞాని మాత్రలు హెల్త్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు మేధోశక్తి పెంపొందించేందుకు బ్రహ్మజ్ఞాని మాత్రలను అలాగే విద్యార్థులకు హెల్త్ కిట్లను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని వారు తెలిపారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివి గురుకులాలకు ప్రభుత్వానికి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి, డాక్టర్ దీపాంజలి, ఎస్ ఓ స్వప్న ఆయుష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

నవ తెలంగాణ మిరు దొడ్డి



హమాలీ కార్మికులకు వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ మండల నాయకులు ఎల్లం అన్నారు. సోమవారం అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ మండల కన్వీనర్ ఎల్లం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం అక్బరుపేట భూంపల్లి తహశీల్దార్ కార్యాలయంలో హమాలీ సంఘం కార్మికులు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పని చేస్తున్న హమాలీ కార్మికులందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. 55 సంవత్సరాలు పైబడిన హమాలీలకు నెలకు రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలనారు. కార్యక్రమంలో హమాలి కార్మికుల గ్రామ అధ్యక్షులు కూతురు స్వామి,నాగేంద్ర, శేఖర్, శ్రీనివాస్, వెంకట్, హమాలి కార్మికులు పాల్గొన్నారు.

లాటరీ పద్ధతిలో డబుల్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవ తెలంగాణ కొండపాక



ఈ నెల 21న గజ్వేల్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు లాటరీ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. మంగళవారం ఉదయం 10.30 గంటలకు గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో గజ్వేల్ ఆర్డీఓ ఆధ్వర్యంలో వీడియోగ్రఫీ మధ్య పారదర్శకంగా 1100 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపికకు లాటరీ తీస్తామని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పొందేందుకు ఎలిజిబులిటీ జాబితాలో ఉన్నవారు ఉదయం 10.30 గంటలకు మహతి ఆధ్వర్యంలో వచ్చి లాటరీలో పాల్గొనాలని తెలిపారు.

పేపర్ లీకేజీకీ నిరసనగా కేసీఆర్, కేటీఆర్ ఫ్లెక్సీల దహనం

నవతెలంగాణ-నంగునూరు



'కేసీఆర్ కూతురు కవితదే జీవితమా. ఓట్లేసిన నిరుద్యోగులు, రైతులవి జీవితాలు కావా?' అని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ప్రశ్నించారు. పేపర్ లీకేజీకి నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నంగునూరులో కేసీఆర్, కేటీఆర్‌ల ఫ్లెక్సీలను దహనం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మొదటి నుంచి కేసీఆర్ కుటుంబం నిరుద్యోగులు, రైతుల పైన కక్షగట్టిందన్నారు. కేసీఆర్ నోటిఫికేషన్ జారీ చేస్తే కేటీఆర్, కవిత, హరీష్ రావులు నియోజక వర్గాలలో ఉచిత శిక్షణ కేంద్రాలు పెట్టించి మరో దిక్కు కోర్టు ద్వారా ఆపించి ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. గత మూడు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు 5 లక్షలు ఎకరాల్లో పంటలు నష్టపోయి రైతులు తీవ్ర ఆవేదనలో ఉంటే నష్ట పరిహారం మాటే లేదన్నారు. ఉద్యోగాలు వచ్చినట్టే వచ్చి ప్రశ్న పత్రాలు లీకేజీల వల్ల 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలు అగమ్యగోచరంగా మారి దుఃఖంలో ఉంటే నేటి వరకు ఊసే లేదన్నారు. లిక్కర్ స్కాంలో అవినీతికి పాల్పడిన కల్వకుంట్ల కవిత జీవితాన్ని కాపాడాలని ఆగమేఘాల మీద కేటీఆర్, ఇంకొంత మంది మంత్రులు, ఎమ్మెల్యేలను ఢిల్లీకి పంపారని పేర్కొన్నారు. అవినీతిలారైన లిక్కర్ రాణీకి తోడుగా పంపి కూతురు జైలుకు వెళ్లకుండా ఎలాగైనా కాపాడుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు నిరుద్యోగులు, రైతుల జీవితాలంటే విలువలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర హైకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేసి న్యాయాన్ని ధర్మాన్ని, నిరుద్యోగుల జీవితాలను కాపాడాలని కోరారు. చెలికాని యాదగిరి, అనరాజు నాగరాజు, రాగుల కనకయ్య, గౌరబోయిన సంపత్,రాగుల కృష్ణ, జంగిటి శ్రీనివాస్,గోనెపల్లి శివ ప్రసాద్ గౌడ్,బడె సాంబయ్య,అనరాజు గణేష్,రాజమౌళి, లక్ష్మణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీలోని పాలసీతలీకరణ కేంద్రం వద్ద సుమారు రూ.9 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను సోమవారం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సకాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు ఎమ్మెల్యే వెంట చేర్యాల ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, ఎంపీడీవో తారీక్ అన్వర్, మండల పంచాయతీ అధికారి మహబూబ్ అలీ ఉన్నారు.



కేటీఆర్‌ను మంత్రి పదవినుంచి బర్తరఫ్ చేయాలి: ఎమ్మెల్యే రఘునందన్‌రావు

నవ తెలంగాణ-దుబ్బాక



'లక్ష్యంతో లక్షలు వెచ్చించి ఉద్యోగాల కోసం ప్రిపేర్ అయి పరీక్షలు రాసిన నిరుద్యోగుల ఆశల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం, టీఎస్‌పీఎస్సీ నీళ్లు చల్లింది. వీరిద్దరు చేసిన తప్పుకు 20 లక్షల మంది విద్యార్థుల భవితవ్యం ఆగమైంది. ప్రజాస్వామ్యం ఖూని చేసేలా కేసీఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పరాకాష్ఠకు చేరింది. పేపర్ లీకేజీపై మంత్రి కేటీఆర్ అహంకారపూరితంగా మాట్లాడడం సరికాదు. వెంటనే మంత్రి కేటీఆర్‌ను మంత్రి పదవి నుండి తొలగించాలి' అని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు డిమాండ్ చేశారు. సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలో టిఎస్ పిఎస్ సి అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ 30 లక్షల మంది నిరుద్యోగులు టిఎస్ పిఎస్ సి లో అధికారికంగా రిజిస్టర్ చేసుకున్నారని మొన్నటి పేపర్ లీకేజీ వ్యవహారంతో వీరందరి భవిష్యత్తు ఆగమైందన్నారు. కరీంనగర్ జిల్లాకు చెందిన కేటీఆర్ దగ్గరి నాయకుల కుటుంబ సభ్యులకు ముందుగానే పేపర్ లీకయ్యిందని ,అందుకే వారు పరీక్షలు బాగా రాశారని ఆరోపించారు. ఓయూ చుట్టూ నిర్బంధ కంచెల్ని వెంటనే తొలగించి విద్యార్థులపై పెట్టిన కేసుల్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.రూ.3లక్షల కోట్ల బడ్జెట్ పెట్టి తెలంగాణను అభివృద్ధి చేస్తున్నామంటున్న కేటీఆర్ కు సర్పంచుల ఆత్మహత్యలు కనబడట్లేదా అని మండిపడ్డారు.రాణి రుద్రమ,సమ్మక్క సారక్కల పోరాట స్ఫూర్తితో కేసీఆర్ సర్కారును గద్దె దించాలన్నారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబటి బాలేష్ గౌడ్,బిజెపి జిల్లా నాయకులు కిష్టమ్మగారి సుభాష్ రెడ్డి,ఎంపిటిసి పరికి రవి గౌడ్,పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

10 గ్రామాలకు ఒక యూనిట్‌గా బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు



నవ తెలంగాణ - సిద్దిపేట

పది గ్రామాలకు ఒక యూనిట్‌గా ఆత్మీయ సమ్మేళనాలు జిల్లావ్యాప్తంగా ఏప్రిల్ 20 వరకు నిర్వహించినట్లు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ, ఆత్మీయ సమ్మేళనల జిల్లా ఇంచార్జ్ బోడకుంట వెంకటేశ్వర్లు తెలిపారు. మంత్రి క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తుందనీ, మంత్రి హరీశ్ రావు సారధ్యంలో సిద్దిపేట జిల్లాలో అట్టహాసంగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తామన్నారు. పది గ్రామాలకు ఒక్క యూనిట్ గా ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహిస్తామని, ప్రతి ఒక్కరినీ, అన్ని వర్గాల ప్రజలను ఈ సమావేశంలో భాగస్వామ్యం చేస్తామన్నారు. నాడు - నేడు జరిగిన అభివృద్ధి నీ ఈ సమావేశాల్లో వివరిస్తామని, ఏప్రిల్ 20వరకు ఈ సమావేశాలు ముగించాలని పార్టీ నిర్ణయించిందాని తెలిపారు. ప్రతి పక్షాలు చిన్న విషయాన్ని కూడా భూతద్దంలో పెట్టీ చూస్తుందనీ, కేంద్రంలోని బీజేపీ ఈ రాష్ట్రానికి ఎం చేసిందో చెప్పాలనీ అన్నారు. బండి సంజయ్ పేపర్ లిఖిజ్ లో కేటీఆర్ హస్తం ఉందనడం హాస్యాస్పదమని, గుజరాత్ రాష్ట్రంలో ఇప్పటికే చాలాసార్లు పేపర్ లీకేజీ అయిందనీ అన్నారు. రేవంత్ రెడ్డి ఏం మాట్లాడుతాడో తెలవదని, అతనిది నోరా.. మోరా ...అని ప్రశ్నించారు. కేంద్రం నిధులలో రాష్ట్రానికి మొండి చెయ్యి అని, 14ఏప్రిల్ న అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహిస్తమని, ఏప్రిల్ 25 నా పార్టీ జెండా ఆవిష్కరణ, ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావం దినోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రాజనర్సు, రాధాకృష్ణ శర్మ, ఎల్లారెడ్డి , రవీందర్ రెడ్డి, సోమిరెడ్డి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

లీకేజీ పాపం రాష్ట్ర పభుత్వానిదే



నవ తెలంగాణ-సిద్దిపేట

లీకేజీ పాపం రాష్ట్ర పభుత్వానిదే అని, టీఎస్పీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకల కోసం నిర్వహించిన పరీక్షల పత్రాల లీకేజీ వ్యవహారానికి మంత్రి కేటీఆర్ బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ డిమాండ్ చేశారు. పార్టీ పిలుపుమేరకు సోమవారం పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తాలో లీకేజీకి నిరసనగా బీజేపీ నాయకులు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీకేజీ కేసులో అరెస్టు చేసిన వారిని కస్టడీలోకి తీసుకొని విచారించకుండానే ఇద్దరు వల్లే పేపర్ లీక్ అయిందంటూ మంత్రి కేటీఆర్ ఎలా నిర్ధారిస్తారని ప్రశ్నించారు. టీఎస్పీఎస్సీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగికి కీలక బాధ్యతలు అప్పగించడంలోనే అసలు రహస్యం దాగి ఉందన్నారు. గ్రూప్ వన్ పరీక్షల్లో నమ్మలేని నిజాలు బయటకు వస్తున్నాయని, బీఆర్ఎస్ నేతల పిల్లలు, బంధువులు, వారి వెంట పనిచేసే వాళ్లు గ్రూప్-1 పరీక్షలో క్వాలిఫై కావడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. సీఎం కొడుకు ప్రమేయం ఉన్న నేపథ్యంలో కేసీఆర్ నియమించిన సిట్ తో విచారణ ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తేనే వాస్తవాలను వెలుగులోకి వస్తాయన్నారు. నిరుద్యోగుల బాధలను పట్టించుకోని కేసీఆర్.. లిక్కర్ దందా చేసిన తన బిడ్డను కాపాడుకోవడానికి ఢిల్లీకి మంత్రులను పంపడం సిగ్గుచేటని విమర్శించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ప్రతి శ్రీనివాస్ యాదవ్, రామచంద్ర రావు,మల్లమ్మ గారి శ్రీనివాస్ రెడ్డి,పురుమాండ్ల నరసింహారెడ్డి,పిట్ల పరశురాములు, బెదురు కుమారస్వామి, బుగ్గ రాజు, వానర యాద మల్లు,తొడుపునూరి వెంకటేశం,గోనె మార్కండేయులు, రమేష్ గౌడ్, ఎల్లయ్య,మూర్తి కరుణాకర్ రెడ్డి, ముచ్చర్ల నాగరాజు,చెంది సత్యనారాయణ,దినేష్,గాడిపల్లి అరుణ రెడ్డి, బొమ్మగోని పద్మ,ఉమాపతి, కనకరాజు, శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి,వేణుగోపాల్, నవీన్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించి పేస్కెల్ కల్పించాలి



నవతెలంగాణ కొండపాక

ఈ పంచాయతీ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించి పే స్కేల్ అమలు చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు నవీన్ గౌడ్ అన్నారు. జిల్లాలోని ఆయా మండలాల్లో ఈ పంచాయతీ వ్యవస్థలో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, జిల్లా ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్‌ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. గౌరవ అధ్యక్షులు మంద లక్ష్మణ్ సంఘం ప్రధాన కార్యదర్శి బరిగే నర్సింలు, కోశాధికారి సంతోష్, సభ్యులు, పర్శరాములు, రాజేందర్ నాగరాజు,సుభాష్, కిషన్, రాజు, మహిళ నాయకులు శాలిక, ప్రసన్న రాని, స్రవంతి పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి



నవ తెలంగాణ కొండపాక

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు అండగా నిలుస్తోందని ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య అన్నారు. సోమవారం మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దొమ్మాట బాబుకు రూ.49,500, తలపాక మల్లేశంకు రూ.45 వేలు, దేవర నవ్యకు రూ.25 వేలు, దూలం నర్సింలుకు రూ.14 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఏసీస్ డైరెక్టర్ నలమాస్ వెంకటేశం, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రాశుల నరేందర్. రైతుబంధు సమితి గ్రామ కో ఆర్డినేటర్ రాశుల యాదవ్‌రావు, ఉపసర్పంచ్ జాలిగామ నర్సింగరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు సన్వాల ఆనందం, పంచాయతీ కార్యదర్శి స్వామినాథ్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలు యాదగిరి, సన్వాల నరసయ్య, సన్వాల రవి, జక్కుల లింగం, కరిడిపల్లి సత్తయ్య, గౌరీగౌడ్ రుక్మీ బాలయ్య, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ రాయపోల్

పాఠశాల స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఐదవ తరగతి విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి పాఠశాలలో మిగతా విద్యార్థులకు విద్యాబోధన చేశారని బేగంపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోష అన్నారు. సోమవారం రాయపోల్ మండలం బేగంపేట ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. డీఈఓగా పి.యశ్వంత్, సెక్టోరియల్ అధికారిగా ఎం.అభిలాష్, ఎంఈఓగా పి.వైష్ణవి, ప్రధానోపాధ్యాయురాలుగా ఎం.వైష్ణవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలుగా వి.సంజన వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ మంకిడి స్వామి, ఉపాధ్యాయులు ఆండాలు, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నస్వామికి నీలం మధు విరాళం



నవ తెలంగాణ జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని కొడకంచి గ్రామంలో కొనసాగుతున్న మల్లన్న స్వామి జాతర ఉత్సవాలలో బీ ఆర్ఎస్ రాష్ట్ర నేత పటాన్చెరువు నియోజకవర్గ చిట్కుల్ గ్రామపంచాయతీ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ మంగళవారం పాల్గొని మల్లన్న స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ అవసరాల దృష్ట్యా ఆలయవరణలో రూ.2.50 లక్షలతో బోర్ వేయించి నీటి సౌకర్యం కల్పించారు. ఉత్సవాలకు హాజరైన నీలం మధు ముదిరాజ్‌కు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ నూతనంగా ఏర్పాటు చేసిన బోరును ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్,మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్,పెద్ద గొల్ల అంజేయులు యాదవ్,వెంకటేశ్ యాదవ్,మహేశ్ యాదవ్, మల్లేష్ యాదవ్,శ్రీశైలం యాదవ్,శ్రీను యాదవ్,కృష్ణ యాదవ్,లక్ష్మణ్ యాదవ్,లింగ. యాదవ్,ఏళ్లేష్ యాదవ్, వెంకటేశ్,బిక్షపతి, సత్యనారాయణ,నాగరాజు,శ్రీనివాస్, మహేష్,యాదవ సంఘం సభ్యులు, ఎస్ ఎం ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు పదో తరగతి మూల్యాంకన కేంద్రం కేటాయింపు

నవ తెలంగాణ - సిద్దిపేట

పదవ తరగతి పరీక్ష మూల్యాంకన కేంద్రాన్ని సిద్దపేట జిల్లాకు మంజూరు చేయించిన మంత్రి హరీశ్ రావుకి పి ఆర్ టి సిద్దిపేట జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జిల్లా శాఖ అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ గౌరవాధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజంలు తెలిపారు. 100 కిలోమీటర్ల పైన ఉన్న సంగారెడ్డికి మూల్యాంకనానికి వెళ్లాలంటే ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని, సిద్దిపేటలో మూల్యాంకన్న కేంద్రం ఏర్పాటుతో ఇబ్బందులు తప్పయని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా మంత్రికి పీఆర్టీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం మూలంగానే ఇది సాధ్యమైందని అన్నారు. మూల్యాంకన కేంద్ర ఏర్పాటు కు సహాయ సహకారాలు అందించిన శాసనమండలి సభ్యులు కూర రఘోత్తంరెడ్డి, ప్రతిపాదనలు పంపించి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

సిద్దిపేటలో బీజేపీ జెండా ఎగరేస్తాం



నవ తెలంగాణా-సిద్దిపేట

సిద్దిపేటలో ఈసారి బీజేపీ జెండా ఎగరవేస్తాం. ఈ ఉగాది చేదు వాళ్లకు.. తీపి మనకు. 18 ఏండ్ల నిరంకుశత్వాన్ని తరిమి కొడదాం. బీజేపీ కార్యకర్తలం ఏకం అవుదాం' అని బీజేపీ నాయకులు చక్రధర్ గౌడ్ అన్నారు. ఇటీవల ఢిల్లీలోని బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు, కేంద్ర నాయకుల ఆధ్వర్యంలో చక్రధర్‌గౌడ్ బీజేపీలో చేరారు. సోమవారం బీజేపీ కార్యకర్తలు, అభిమానులు సిద్దిపేటలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మొదటగా పొన్నాల వద్ద ఉన్న బసవేశ్వర విగ్రహం నుంచి మొదలై, బ్లాక్ ఆఫీస్ చౌరస్తా మీదుగా పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అక్కడి నుండి వడ్డేపల్లి దయానంద్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భగా బీజేపీ సీనియర్ నాయకులు చక్రధర్ గౌడ్‌ను సన్మానించారు. సీనియర్ నాయకుల సలహాలతో బీజేపీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. సిద్దిపేటలో నేటి నుండి అక్రమాలపై పోరాటం చేస్తానన్నారు. బీజేపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడితే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు గుండ్ల జనార్ధన్ , వేణుగోపాల్, యదమల్లు, రమేష్ గౌడ్, రాజు, తిరుపతి రెడ్డి, పెర్క ఐలయ్య, శ్రీనివాస్, కనకయ్య, పద్మ పాల్గొన్నారు.